www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
శుక్రవారం 11 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 310 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- సీఎం రేవంత్ రెడ్డి



2 లో..

## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

- హైదరాబాద్‌లోపలు చోట్ల ఈదురుగాలుల వర్షం
- అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి సూచన



2 లో..

## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

- ప్రభుత్వ అధికారలతో సాధికారిక కమిటీ భేటీ
- నివేదిక సమర్పించిన ప్రభుత్వం



2 లో..

# తెలంగాణ విద్యా వ్యవస్థలో మార్పులు

- ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్
- యంగ్ ఇండియా నా బ్రాండ్
- సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్
- విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం
- యంగ్ ఇండియా బ్రాండ్ లో విద్యా, వైద్యం,ఉదోగ్యలాలే ముఖ్యం
- యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శకుస్థాపనలో రేవంత్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 10:





ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వ విద్యా విధానంలో ప్రాథమిక స్థాయిల్లోనే అస్పష్టత ఉన్నదని గమనించి, ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విధానం ప్రవేశపెట్టాలన్న ఆలోచన చేసినట్టు వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా గతేడాది శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (YIPS) ను ముఖ్యమంత్రి గురు వారం నాడు ప్రారంభించారు. హైదరాబాద్ మంచిరేవులలో ఏర్పాటు చేసిన పోలీస్ స్కూల్‌ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. విద్య, ఉద్యోగం, ఆరోగ్యం ప్రజా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతలు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నా. తరగతి గదులను బలంగా నిర్మించినప్పుడే ఈ దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. ప్రజలు మాకిచ్చిన అధికారం ప్రజలకు



ఉపయోగపడాలి. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలి. యంగ్ ఇండియా మా బ్రాండ్. అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలుగా పనిచేస్తుంది.ప్రభుత్వ బేసిక్ ఎడ్యుకేషన్‌లో విధానంలోనే చిన్న అస్పష్టత ఉన్నదని నిపుణులతో ఎడ్యుకేషన్ కమిషన్ వేశాం. నిపుణులతో చర్చించాం. ప్రభుత్వ బడుల్లో ప్రీస్కూల్ విధానం ప్రవేశపెట్టాలని ఆలోచన చేశాం. ప్రైవేటు స్కూళ్లల్లో ఎలాగైతే పిల్లలకు రవాణా సౌకర్యం ఉంటుందో అదే తరహాలో నిరుపేద కుటుంబాల



పిల్లలకు ఉచితంగా రవాణా సదుపాయాలు కల్పించి వారికి ఉత్తమమైన ప్లే స్కూల్ విద్యను అందించాలని నిర్ణయించాం.

2 లో..

## బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

- వారిని అంగన్ వాడీల్లో చేర్పించాలి
- పిల్లలకు పోషకాహారం అందించేలా కృషి
- అధికారులకు సూచించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,ఏప్రిల్10( వెలుతురు):

బడిబాట తరహాలో పిల్లలను గుర్తించి అంగన్‌వాడీల్లో చేర్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ప్రస్తుతం 30 కేంద్రాల్లో ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, 198 కేంద్రాల్లో 5 మంది లోపే ఉండటం, 586 కేంద్రాల్లో 10 మంది లోపే ఉండటం ఆందోళన కలిగించే విషయం అని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సచివాలయంలో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ,

2 లో..




## సీఎం రేవంత్ రెడ్డి మతిస్థిమితం లేకుండా బాధ్యతరహితంగా మాట్లాడుతున్నారు

- రాహుల్ మెప్పు కొరకు విమర్శ చేయాలి కాబట్టే మాట్లాడారు.
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 10:



రేవంత్ రెడ్డి మతి స్థిమితం లేకుండా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు .రాహుల్ మెప్పు కొరకు విమర్శ చేయాలి కాబట్టే మాట్లాడారు. రేవంత్ బుడ్డరా?న్ ల మాట్లాడుతున్నారు తెలంగాణ ను రేవంత్ రాహుల్ గాంధీ పాదాల వద్ద తాకట్టు పెట్టారనీ విమర్శించారు రాజ్యాంగేతర శక్తి ల మీనాక్షి నటరాజన్ సెక్రటేరియేట్ లో అడుగు పెట్టారు, సీఎం లేనప్పుడు అజ్ఞాత వ్యక్తి సెక్రటియేట్ లో రివ్యూ చరిత్రలో లేదన్నారు, రేవంత్ నీ స్థాయిని మించి మోదీ పై మాట్లాడటం మానుకో అని హెచ్చరించారు. ప్రధాని పదవి కొరకు నెహ్రూ దేశాన్ని ముక్కలు చేశారు, దేశ విభజనకు కారణం కాంగ్రెస్ రేవంత్ చరిత్ర మర్చిపోయిన దేశ ప్రజలు మర్చిపోలేదు, హామీలు అమలు చేయకుండా అహ్మదాబాద్ లో గొప్పలు చెప్తావా? గ్యారంటీ ల పై చర్చకు సిద్దమా? రాహుల్ గాంధీ నీ తెలంగాణ ప్రజలు

2 లో..



## మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తి తో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది

- మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:

కుల వివక్షకు వ్యతిరేకంగా సమ సమాజం కోసం పోరాడిన బహుజన తత్వవేత్త దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. దేశానికి జ్యోతిబాపులే అందించిన

2 లో..

## ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ



- ప్రతి ఒక్కరూ దీనిని హర్షించాల్సిందే
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్10( వెలుతురు):

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం అన్నారు. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన

2 లో..

## పవన్ తనయుడు కోలుకుంటున్నాడు

- అంతా మా కులదైవం ఆంజనేయుడి కరుణ
- ఎక్స్ వేదికగా చిరంజీవి వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 10( వెలుతురు):

సింగపూర్ స్కూల్‌లోని తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన డిప్యూటీ సీఎం పవన్



కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఆరోగ్యంపై మెగాస్టార్ చిరంజీవి తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. గురువారం సింగపూర్‌లో చిరంజీవి మాట్లాడుతూ.. మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడన్నారు. అయితే బాబు ఇంకా కోలుకావాల్సి ఉందని పేర్కొన్నారు. మా కులదైవం అంజనేయస్వామి దయతో.. కృపతో త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడని

2 లో..

## మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

- మీరు కోరుకున్న విధంగా జగన్ పాలన
- జగన్ 2.0 పాలన కోసం ప్రజలు ఎదురుచూపు
- చంద్రబాబు హామీలు విస్మరించి అబద్దాలతో కాలక్షేపం
- పాత బీహార్‌లా ఏపి తయారయ్యింది..
- రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది
- కర్నూలు జిల్లా నేతలతో వైకాపా అధినేత జగన్

అమరావతి,ఏప్రిల్10( వెలుతురు):

ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర

2 లో..



## చెట్లను నరికివేస్తే చర్యలేవీ

- జింకలు చనిపోయినా పట్టించుకోరా
- కంచెగచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం
- మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్10( వెలుతురు):





చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం

3 లో..

## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం

- రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతాం
- బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్

హైదరాబాద్, ఏప్రిల్10( వెలుతురు):

తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం అని, రేవంత్ రెడ్డి సహకారంతోనే అధికారం చేపడతామని బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందని, నిజామాబాద్ బీజేపీ ఎంపీ



2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## మరో మూడ్రోజుల పాటు ఉరుములతో వర్షం

**హైదరాబాద్,ఏప్రిల్10( వెలుతురు):**

హైదరాబాద్ నగరంలో గురువారం సాయంత్రం పలు చోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచే వాతావరణం చల్లబడగా.. సాయంత్రానికి వర్షం మొదలైంది రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మేడ్చల్, గగిల్లాపూర్ తదితర ప్రాంతాల్లో చిరు జల్లులు పడ్డాయి. ఎస్ఆర్ నగర్, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రోడ్లు జలమయం అయ్యాయి. క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో వర్షాలు పడుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. హైదరాబాద్‌లో ఇవాళ తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కొనసాగే అవకాశం ఉందని వెల్లడించింది. నగరంలో రానున్న 48 గంటల పాటు– ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని పేర్కొంది. ఇదిలావుంటే రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు– ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, మహబూబా బాద్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వర్షం కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఇప్పటికే ఎల్లో హెచ్చరికలు జారీచేసినట్లు తెలిపింది. కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉంది. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వాన కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. ఈ గాలి దుమారానికి పలు ప్రాంతాల్లోని భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీ హెచ్చరించింది. అలాగే భారీ వర్షాలు, ఈదరుగాలులు నేపథ్యంలో మాన్‌సూన్, డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు– వివరించింది. విపత్కర పరిస్థితులు ఎదురైతే.. వెంటనే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 040-2111-1111కు కాల్ చేయాలని నగర వాసులకు సూచించింది. ఆఫీసులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే వాహనదారులు చాలా జాగ్రత్తతో వెళ్లాలని అప్రమత్తం చేసింది. అలాగే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద నిలువ వద్దని ప్రజలకు తెలిపింది. ఐటీ–కారిడార్‌లోని ఉద్యోగాలు ఒకే సారి రోడ్లపైకి రావొద్దని నగర ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఓ వేళ మీరు వెళ్లే రహదారుల్లో భారీగా ట్రాఫిక్ ఉంటే.. 100కు కాల్ చేసి.. మీరు ఏ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నారో చెబితే.. ఆ పీఎస్ పరిధిలోని పోలీసులు నిమిషాల్లో అక్కడి చేరుకొని.. ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తారని ట్రాఫిక్ విభాగం పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

## కంచగచ్చిబౌలి భూములను పరిశీలించి కేంద్ర కమిటీ

**హైదరాబాద్,ఏప్రిల్10( వెలుతురు):**

నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవహారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్ఆర్డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ–జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ–కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ–.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ–జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ– ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

## బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

ఇతర అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. సీతక్క పేర్కొన్నట్టుగా, పోషకాహార తెలంగాణే మన లక్ష్యం. అందుకు అంగన్‌వాడీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.. రాష్ట్రంలో 313 అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా తెరుచుకోకపోవడాన్ని తప్పుపడుతూ, చిన్నారులు లేరనే సాకుతో వ్యవస్థను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. సిబ్బందిని ఉత్తేజపరిచేందుకు త్వరలో గ్రేడింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి తెలిపారు. మంచి గ్రేడింగ్ పొందిన సెంటర్ల సిబ్బందికి మరియు సంబంధిత జిల్లా అధికారులకు అవార్డులు అందిస్తామని చెప్పారు. అలాగే సరఫరా సామాగ్రిలో నాణ్యత లోపించినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. కందిపప్పు కొనుగోళ్ల విషయంలో నిబంధనల ప్రకారం ఈ–టెండర్ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిలో అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇకపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. సామ్, మామ్ ద్వారా బలహీన చిన్నారులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, 50 శాతం కేసుల్లో అసలు రిపోర్ట్ చేయకపోవడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాగే బాల్యవివాహాలు, పిల్లల అమ్మకాలు, నిబంధనలకు వ్యతిరేకంగా జరిగే దత్తత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## మహాత్మా జ్యోతి రావు పూలే స్ఫూర్తి తో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు పోతుంది

సేవలను ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ స్మరించుకున్నారు. వర్ణవివక్షను రూపుమాపడం కోసం దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం ,మహాత్మా జ్యోతిరావు పూలే ఆచరించిన కార్యచరణ మహోన్నతమైందని తెలిపారు. భారతదేశంలో అట్టడుగు వర్గాల పై జరుగుతున్న దాస్టికాలపై పోరాటం చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే. తన జీవితాన్ని భార్య సావిత్రిబాయి సహకారంతో పోరాటం ప్రతిఘటన సంస్కరణకు అంకితం చేసిన మహోన్నతుడాయన.కుల లింగ వివక్షతకు తావు లేకుండా విద్యా సమానత్వం ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయని పూలే ఆలోచన విధానాన్ని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతి బాపులే ను స్మరించుకుంటూ ప్రగతి భవన్ కు మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజా భవన్ గా నామకరణం చేసుకున్నామని గుర్తు చేశారు. జ్యోతిబాపూలే విద్యా కు ఇచ్చిన ప్రధాన్యత తో వెనబడిన తరగతుల గురుకులాలకు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాలుగా ముందుకు వెళ్తున్నాయి. తెలంగాణలో సామాజిక న్యాయం కోసం దేశానికే దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం కుల గణన చేసుకున్నామని వెల్లడించారు. బీసీలకు 42% రాజకీయ విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు పెంచడానికి చట్టం చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోతూ సామాజిక న్యాయం ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలతో ముందుకు పోతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# తెలంగాణ విద్యా వ్యవస్థలో మార్పులు

రాష్ట్రంలో 29 వేల ప్రభుత్వ స్కూళ్లు ఉంటే, వాటిల్లో 18.50 లక్షల మంది పిల్లలు చదువుతున్నారు. ప్రైవేటులో 11,500 స్కూళ్లు ఉంటే వాటిల్లో 30 లక్షల మంది విద్యార్థులున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ క్వాలిఫికేషన్స్ ఉన్న వారు పని చేస్తున్నప్పటికీ విద్యార్థులు చేరడం లేదంటే మన విధానంలోనే లోపం ఎక్కడుందో ఆలోచన చేశాం. 5 సంవత్సరాల వయసు ఉంటేనే ప్రభుత్వ స్కూళ్లకు పంపాలన్న నిబంధన ఉంది. అదే ప్రైవేటు స్కూళ్లల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ అంటూ విధానం ఉండటంతో తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. మూడేళ్లు ప్రైవేటు స్కూళ్లల్లో చదివించి ఒకటవ తరగతికి ప్రభుత్వ స్కూళ్లకు ఎవరూ మార్చడం లేదు. విధి నిర్వహణలో కాలం గడుపుతూ కుటుంబాలకు సమయం ఇవ్వలేక, పిల్లల చదువులపై సరైన దృష్టిని సారించలేక వారు ఎలా చదువుకుంటున్నారో తెలియక ఆందోళన పడుతున్న పోలీసు సిబ్బందికి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఒక మంచి అవకాశం. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు కాకీ డ్రెస్ వేసుకునే ప్రతి పోలీసుకు ఈ స్కూల్ అత్యంత ప్రాముఖ్యమైనది. పోలీసు సిబ్బంది ఆలోచన, వారిలోని ఆవేదనపై నాకు ఒక స్పష్టమైన అవగాహన ఉంది. గతంలోపాలించిన ముఖ్యమంత్రులకు ఒక్కో అంశంపై ఒక్కొక్కరు ప్రాధాన్యతగా ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసినట్టే యంగ్ ఇండియా అన్నది మా బ్రాండ్.పెద్ద పెద్ద సంస్థల భాగస్వామ్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. YISU తో పాటు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ మొదలుపెట్టుకున్నాం. మాస్టర్స్ చేయడానికి వీలు కల్పించాలన్న ఉద్దేశంతో స్కిల్స్ యూనివర్సిటీలో డిగ్రీని కూడా ప్రవేశపెట్టాం. ఆ వర్సిటీలో మొదటి బ్యాచ్‌కు నూటికి నూరు శాతం ఉద్యోగాలు వచ్చాయి. ఇదే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ విషయంలో కూడా 58 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను చేపట్టాం.ఆర్మీ స్కూల్, సైనిక్ స్కూల్, డిఫెన్స్ అకాడమీ అంటూ రకరకాల బ్రాండింగ్‌తో గొప్ప గొప్ప స్కూళ్లు ఉన్నట్టుగానే సమాజంలో నిత్యం సేవలు అందిస్తున్న పోలీసు కుటుంబాల పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో పోలీసు స్కూలును ప్రారంభించాం.పోలీసు స్కూల్‌లో చదివామన్న ఒక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకోవడానికి ఈ స్కూల్ ను తీర్చిదిద్దాలి. అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. ముఖ్యమంత్రిగా నేను మీతో ఉంటా. నిధులు, అనుమతులు ఏం కావాలన్నా ఇబ్బంది రాదని మాట ఇస్తున్నా. కేజీ నుంచి పీజీ వరకు మీ స్కూల్‌ను మీరు తీర్చిదిద్దుకోండి. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఎన్నో కంపెనీలకు పోలీసులు రక్షణ కల్పిస్తూనే ఉన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆ సంస్థలు కొన్ని నిధులను అందించాల్సిన బాధ్యత ఉంది. పోలీస్ స్కూల్‌కు వంద కోట్లతో కార్పస్ ఫండ్ ఉండే విధంగా ఆలోచనలు చేయండి. అందుకు అవసరమైన సహకాన్ని ప్రభుత్వం అందిస్తుంది. తక్కువ సమయంలో మంచి క్యాంపస్‌ను తయారు చేసినందుకు అభినందనలు. పోలీసు కుటుంబాల పిల్లలు వీలైనంత మందిని ఇక్కడ చదివించుకోండి. వారికి ఇంకా మెరుగైన వసతులు ఏర్పాటు చేయడంపై ఆలోచన చేద్దాం. విద్య విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దు. మీ పిల్లల్లో స్ఫూర్తిని నింపండి” అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,లోక్‌సభ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ డీజీపీ జితేందర్ , హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్, యంగ్ ఇండియా పోలీస్ అకాడమీ, స్కూల్ ఇంచార్జ్ సీవీ ఆనంద్ ,గ్రేహౌండ్స్ అదనపు డీజీ స్టీఫెన్ రవీంద్ర ,ఇతర పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## సీఎం రేవంత్ రెడ్డి మతిస్థిమితం లేకుండా బాధ్యతరహితంగా మాట్లాడుతున్నారు

అసహించుకుంటున్నారనీ అన్నారు, హామీలు అమలు చేయనందుకు రాష్ట్ర ప్రజలు రాహుల్ ను తెలంగాణ లో అడుగు పెట్టనివ్వరు, రాహుల్ గాంధీ కి తెలంగాణ కు వచ్చే మొహం లేదనీ ఆయన అన్నారు, దమ్ముంటే HCU లో రాహుల్ గాంధీ మీటింగ్ పెడతారా? తొందర్లోనే కాంగ్రెస్ ముక్త్ భారత్ రాబోతుంది,కాంగ్రెస్ ది ఔరంగజేబు ఐడియాలజీ కాంగ్రెస్ ది హిందువు వ్యతిరేక, ముస్లిం అనుకూలం ఐడియాలజీ రేవంత్ ఇచ్చిన హామీలు నెరవేర్చుననే నమ్మకం ఉంటే రాజీనామా చేసి ఇప్పటికీ ఇప్పుడు ఎన్నికలకు వెళ్లే దమ్ముందా? కనీసం రేవంత్ కొడంగల్ లో రాజినామా చేయగలడా? రాహుల్ గాంధీ కి భారత్ కంటే ఇతర దేశాల మూలాలు ఎక్కువ ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి తెలిపారు ,అందుకే ఆయనకి విదేశాలు అంటే ప్రేమ ఎక్కువ రాహుల్ పాదయాత్ర చేస్తే మోకాలు అరిగాయి తప్ప దేశానికి ఏమొచ్చింది, %ఎజఖ% భూముల వ్యవహారం వెనుక కేటీఆర్ ఉన్నాడనే అనుమానం మాకుందని ఆయన ఆరోపించారు, అహ్మదాబాదులో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి తన స్థాయికి మించి ప్రధాని మోదీజీ విమర్శించారు. దేశ ప్రజల ఆదరాభిమానాలతో వరుసగా మూడో సారి ప్రధాని అయిన మోదీజీ గురించి మాట్లాడే అర్హత కూడా లేదు. సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసమే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీజీని, బిజెపిని టార్గెట్ చేశారు.కాంగ్రెస్ ఇంఛార్జీ మీనాక్షి మొన్ననే సీఎం రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్ నుంచి తరిమేసి, తానే స్వయంగా మంత్రులతో కలిసి HCU అంశాన్ని సమీక్షించారు. ఆ ఏపిసోడుతో తన సీఎం పదవికి కౌంట్ డౌన్ మొదలైందని భావించిన రేవంత్ రెడ్డి, ఎలాగైనా తన పదవిని కాపాడు కోవాలనే ఎత్తుగడలో భాగంగానే సోనియా, రాహుల్ మెప్పు పొందేందుకు ప్రధాని మోదీజీని, బిజెపిని విమర్శించారు.బిజెపి అంటే దేశభక్తి పార్టీ అని, కాంగ్రెస్ మాదిరిగా కుహనా సెక్యులర్ పార్టీ కాదని దేశ ప్రజలంతా ఏనాడో గ్రహించి పార్టీని గెలిపిస్తూ వస్తున్నారు. మోదీ గ్యారంటీలతో దేశ ప్రజలను బిజెపి మోసం చేస్తోందంటూ రేవంత్ మాట్లాడడం చూస్తుంటే, ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే .... అనే సామెత గుర్తొస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలనే బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఇపుడు 16 నెలలు దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయలేక ఎగ్గొట్టడమే కాకుండా, కాంగ్రెస్ మాదిరే బిజెపి కూడా మోసం చేస్తున్నట్టుగా రేవంత్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే ... పచ్చ కామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్టుగా ఉంది రేవంత్ రెడ్డి తీరు ... ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే... దొంగే దొంగా దొంగా అని అరిచినట్టుగా ఉంది. తెలంగాణలో బిజెపిని ఖతం చేయడమే తన లక్ష్యమని అహ్మదాబాదు వేదికగా చెప్పుకున్నాడు రేవంత్ రెడ్డి. ఏమైంది మొన్న గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టరులో సుడిగాలి పర్యటన చేసి కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించమని ప్రచారం చేస్తే, పట్టభద్రులు బిజెపిని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డి చెంప చెళ్లుమనిపించే తీర్పునిచ్చారు. లోకసభ ఎన్నికల్లో ఆయన సిట్టింగు మల్కాజిగిరి సీటు, ఆయన సొంత అసెంబ్లీ సెగ్మెంటు కొడంగల్ ఉన్న పాలమూరు సీటులో గెలిచింది బిజెపినే కదా.తెలంగాణలో బిజెపిని ఖతం చేయడం రేవంత్ రెడ్డికి వంద జన్మలెత్తినా సాధ్యం కాదు. తెలంగాణలో బిజెపిని ఖతం చేయడం ఎవని తరం కాదు. ఇపుడు రేవంత్ రెడ్డి మాదిరే మాజీ సీఎం కేసిఆర్ కూడా ఇలాగే విర్రవీగి మట్టికరిచారు. బిజెపిని ఏదో చేస్తామన్నీ ఈ ఇద్దరిని కామారెడ్డిలో ఓడించింది బిజెపినే. కేసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి కూడా పడుతుంది.రేవంత్ రెడ్డి సొంత అసెంబ్లీ సెగ్మెంటులో ఆదరణ కోల్పోయారనడానికి కొడంగలులో అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే లోకసభ ఎన్నికల్లో కాంగ్రెసుకు 23 వేల ఓట్లు తగ్గాయి. వచ్చే అసెంబ్లీ నాటికి కొడంగలులో రేవంత్ రెడ్డిని ఓడించేది బిజెపినే. అంతెందుకు సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే కొడంగల్ అసెంబ్లీ సీటుకు రాజీనామా చేసి మళ్లీ గెలవగలరా. ఆయన అక్కడ బిజెపి చేతిలో ఓడిపోవడం ఖాయం. సొంత సీటులోనే గెలిచే సత్తా లేని రేవంత్ రెడ్డి, తెలంగాణ నుంచి బిజెపిని ఖతం చేస్తామనడం బుడ్డర్ ఖాన్ మాటలే కదా.ప్రధాని మోదీజీని, బిజెపిని విమర్శిస్తూ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును చూసి తెలంగాణ రాజకీయాల్లో బుడ్డర్ ఖాన్ మాదిరిగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారనిపిస్తోంది.ప్రధానిని, బిజెపిని అడ్డగోలుగా తిడితే తప్ప సీఎం కుర్చీ ఉండదని రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ హెచ్చరించాడు. అందుకే కాంగ్రెస్ తెలంగాణ ఇంఛార్జీ మీనాక్షిని సెక్రటేరియటుకు పంపించి రేవంత్ రెడ్డిని తాత్కాలికంగా తరిమేశారు. సీఎం పదవిలో రేవంత్ కొనసాగాలంటే, అదేపనిగా ప్రధానిని, బిజెపిని దూషిస్తూ ఉండాలని టాస్కు అప్పగించారు. దాంతో రేవంత్ రెడ్డి బుడ్డర్ ఖానులా ఇష్టానుసారం మాట్లాడారు.కాంగ్రెసు పార్టీది ఔరంగజేబు ఐడియాలజీ. హిందూ వ్యతిరేకత, ముస్లిం అనుకూలత. దేశాన్ని మత ప్రాతిపదికన విభజించిన పార్టీ కాంగ్రెసు, ప్రధాని పదవి కోసం దేశ విభజనకు అంగీకరించిన దేశద్రోహి, హిందూ ద్రోహి నెహ్రూ. దేశ విభజన నేపథ్యంలో కోట్లాది హిందువులను పొట్టనపెట్టుకున్న పార్టీ కాంగ్రెస్, మజ్లిసు పార్టీతో జతకట్టిన కాంగ్రెసు పార్టీ, ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చి హిందూ బీసీల గొంతు కోస్తున్న పార్టీ కాంగ్రెస్.రాహుల్ గాంధీకి హిందూ, భారతీయ మూలాల కన్నా విదేశీ మూలాలే ఎక్కువ. తల్లి ఇటలీ, తాత ఫిరోజ్ జహంగీర్ ఓ పార్సీ. అందుకే రాహుల్ కు మన దేశం కంటే విదేశాలపైనే ఎక్కువ ప్రేమ. అలాంటి రాహుల్ ఆలోచనలు దేశానికి నష్టం చేసేవే కానీ, మేలు చేసేవి కానేకావు అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యానించారు,

## మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యధేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ–సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2. లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

## తెలంగాణలో ఎవరు అడ్డుకున్నా బిజెపిదే అధికారం

ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కర్షప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఏ రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు.

## ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ

తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటు–వంటి పథకం అమలులో లేదని మంత్రి తెలిపారు. గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చామని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదని అన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి, ఒక్కసారి అయినా సన్న బియ్యం తీసుకునే లబ్దిదారుల ఇంటిలో భోజనం చేయాలి. అప్పుడే వారు తినే అన్నం నాణ్యత ఎలా ఉందో తెలిసి వస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం రేషన్ సరఫరాగా కాకుండా, ఆహార భద్రతకు సంకేతంగా తీసుకుంటోంది. అన్ని శాఖల సమన్వయంతో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు, లోపాలు లేకుండా చూడటం, అధికారుల కర్తవ్యం అని మంత్రి తెలిపారు. అంతేకాకుండా.. 'సన్నబియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి. గతంలో సంవత్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశాం. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నారు. ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## పవన్ తనయుడు కోలుకుంటున్నాడు

ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ మాములుగా ఎప్పటిలాగే బాబు ఉంటాడన్నారు. శుక్రవారం..అంటే ఏప్రిల్ 11వ తేదీ హనుమన్ జయంతి అని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేశారు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడని అన్నారు. మార్క్ శంకర్ కోలుకోవాలని.. వివిధ ప్రాంతాల్లోని పలు ఊళ్లలో.. ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారని.. ఆశీస్సులు అందజేస్తున్నారని చెప్పారు. ఇలా తమ కుటు–ంబానికి అండగా నిలబడి.. వారందరికి నా తరపున, తమ్ముడు పవన్ కల్యాణ్ తరపున, మా కుటు–ంబం యావన్మంది తరపున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. సింగపూర్‌లో పవన్ కుమారుడు మార్క్ శంకర్ చదువుతోన్న స్కూల్‌లో అగ్నిప్రమాదం చోటు– చేసుకుందంటూ సమాచారం అందింది. ఈ ప్రమాదంలో అతడికి కి కాళ్లు, చేతులకు గాయాలైనట్లు పవన్ కళ్యాణ్‌కు సమాచారం అందింది.దీంతో ఆయన సింగపూర్ వెళ్లాలని నిర్ణయించారు. ఆ క్రమంలో పెద్ద సోదరుడు చిరంజీవి దంపతులుతోపాటు– పవన్ కల్యాణ్ సింగపూర్ బయలుదేరి వెళ్లిన సంగతి తెలిసిందే.

# ఎన్నారై అడ్వయిజరీ కమిటీ నియామకం

- సీఎస్ శాంతి కుమారి
- చైర్మన్ గా బి .ఎమ్ వినోద్ కుమార్
- సంవత్సరం లోగా ఇచ్చిన హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి.
- గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం.
- కమిటీలో ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక మాజీ మంత్రి, ఒక మాజీ ఎమ్మెల్యే లు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 10:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు..గల్ఫ్ కార్మికుల సంక్షేమం, సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం నాడు జి.ఓ. విడుదల చేశారు. రెండేళ్ల కాలపరిమితి గల ఈ కమిటీ చైర్మన్ గా ఇండియన్ ఫారిన్ సర్వీస్ రిటైర్డ్ అధికారి, అంబాసిడర్ డా. బి.ఎం. వినోద్ కుమార్, వైస్ చైర్మన్ గా గల్ఫ్ వలసల నిపుణులు మంద భీంరెడ్డి లను నియమించారు. జిఎడి ప్రోటోకాల్, ఎన్నారై



GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Constitution of an Advisory Committee to Study on Gulf Migrants workers Welfare for preparation of Comprehensive NRI Policy – Orders – Issued.

GENERAL ADMINISTRATION (NRI) DEPARTMENT

G.O. Ms. No.57 Dated:10-04-2025.
Read the following:

1. Note received from Chief Minister's Office No. 240/PSCM/2024, Dated:16.09.2024.
2. G.O.Ms.No. 205, G.A (NRI) Dept., Dt: 16.09.2024
3. Note received from Chief Minister's Office No. 4422/CMO/2025, Dated:08.02.2025.

-0-

ORDER :

Government of Telangana have decided to mitigate the hardships of Gulf workers and to implement certain welfare measures for persons hailing from Telangana who are working in Gulf Countries (Bahrain, Kuwait, Iraq, Oman, Qatar, Saudi Arabia and United Arab Emirates).

2. Government, after careful examination of the matter hereby constitute an Advisory Committee to study the issues connected with Gulf Migrant workers welfare and to prepare a Comprehensive NRI Policy with the following members with the tenure of 2 years from the date of this order.

Chairman & Vice Chairman:
1. Dr. B.M. Vinod Kumar, IFS (Retd.) – Chairman,
2. Sri Mandha Bheem Reddy – Vice Chairman,

Hon'Members:
1. Sri Aadi Srinivas, Govt. Whip & MLA , Vemulawada,
2. Sri T. Jeevan Reddy, former MLC, Jagtial,
3. Sri Medipalli Satyam, MLA, Choppadandi,
4. Dr. R. Bhupati Reddy, MLA, Nizamabad Rural,
5. Sri E. Anil Kumar, Chairman, TGMDC,

Members :
1. Sri Singireddy Naresh Reddy,
2. Smt. Lizy Joseph,
3. Sri Chennamaneni Srinivas Rao,
4. Sri Kottala Satyam Nara Goud, Dubai,
5. Sri Guggilla Ravindhar,
6. Sri Nangi Devender,
7. Sri Swadesh Parki Pandla,

Member Secretary :
1. Joint Secretary to Government (Protocol), General Administration Department.

3. The General Administration (NRI) Department shall take further necessary action accordingly.

(BY ORDER IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SANTHI KUMARI
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Chairman, Advisory Committee,
The Vice Chairman, Advisory Committee,
The Hon'ble Members/Members concerned,
Copy to:
PS to CM,
PS to Hon'ble Minister for Transportation& BC Welfare,
PS to Chief Secretary/PS to Secretary (Poll.)/
PS to Jt. Secretary (Protocol),
SF/SC

// FORWARDED BY ORDER //
SECTION OFFICER

విభాగానికి చెందిన జాయింట్ సెక్రెటరీ స్థాయి ఐఏఎస్ అధికారి ఎస్. వెంకట్ రావు కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు. కమిటీలో సభ్యులుగా మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,







చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ లను నియ మించారు. గల్ఫ్ వలసలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కలిగిన ప్రవాసీ కార్మిక నాయకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, డా. లిజీ జోసెఫ్, చెన్నమనేని శ్రీనివాస రావు, కొట్టాల సత్యంనారా గౌడ్, గుగ్గిల్ల రవిగౌడ్, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల లను కమిటీ సభ్యులుగా నియమించారు.

### సీఎం హామీ నేపథ్యంలో...

గత సంవత్సరం ఏప్రిల్ 16న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ తాజ్ దక్కన్ లో గల్ఫ్ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గల్ఫ్ తదితర గమ్యస్థాన దేశాలలోని అల్పాదాయ తెలంగాణ వలస కార్మికులకు ఆయా దేశాలలో లభిస్తున్న వివిధ సంక్షేమ కార్య క్రమాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. దేశంలోని కేరళ, పంజాబ్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో గల్ఫ్ కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలను ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది. ప్రవాసీ కార్మికుల సమస్యలను అర్థం చేసుకోవడానికి, పరిష్కారాలను కనుగొనడానికి ఈ కమిటీ గల్ఫ్ దేశాలను కూడా సందర్శిస్తుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా... సమగ్ర ప్రవాస భారతీయుల విధానం (ఎన్నారై పాలసీ) రూపకల్పన తో పాటు, తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు (గల్ఫ్ తదితర దేశాల్లోని తెలంగాణ ప్రవాసీ కార్మికుల సంక్షేమ బోర్డు) ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

## గుజరాత్ లోని అమూల్ డెయిరీని సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం




(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు , హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 10:** గుజరాత్ రాష్ట్రంలోని అమూల్ డెయిరీ ప్రధాన కార్యాలయాన్నీ గురు వారం నాడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిలతో కలిసి సందర్శించారు, శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ ,అమూల్ డెయిరీ వ్యవస్థకులు త్రిభువన్ వందాస్ కె పటేల్ విగ్రహాలకు వారు ఘనంగా నివాళులు అర్పించారు,అమూల్ ఉత్పత్తి తదితర వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్ లు, ఈ సందర్భంగా లో అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్య క్రమంలో పలువూరు అముల్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తున్నాం

- జైభీమ్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి





**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:** డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆశయాల మేరకు సమానత్వం, సామాజిక న్యాయం లక్ష్యాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంబేద్కర్ కలలుకన్న సమాజాన్ని నిర్మించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ ఛైర్మన్ డాక్టర్ వీసాల మల్లేష్ ఆధ్వర్యంలో జైభీమ్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను గురువారం నాడు మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సాయంత్రం 5 గంటలకు నగరంలో నిర్వహించే సూటు- బూటు ర్యాలీని జయప్రదం చేయాలని అన్నారు. బషీర్ బాగ్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరుగుతుంది. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, అంబేద్కర్ ఉత్సవాల కమిటీ ఛైర్మన్ డాక్టర్ వీసాల మల్లేష్, కో ఆర్డినేటర్ రాపోలు రాములు, కన్వీనర్లు బొమ్మర స్టాలిన్, గజ్జల మల్లిఖార్జున్, వరలక్ష్మి , బోరెల్లి సురేష్ తదతరులు పాల్గొన్నారు.

## బోధన మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్

- శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘటన




**హైదరాబాద్,ఏప్రిల్10( వెలుతురు):** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో షకీల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కేసుల్లో షకీల్ అరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. కొంతకాలంగా ఆయన దుబాయ్‌లోనే ఉంటున్నారు. అయితే షకీల్ తల్లి అనారోగ్యంతో కన్నుమూశారు. అంత్యక్రియల కోసం షకీల్ హైదరాబాద్‌కు వచ్చారు. మాజీ ఎమ్మెల్యే వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ విమానాశ్రయంలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. అయితే తల్లి అంత్యక్రియలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే పోలీసులకు కోరారు. దీనికి పోలీసులు అంగీకరించారు. షకీల్ తల్లి అంత్యక్రియలు ముగిసిన వెంటనే ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకోనున్నారు. ఇప్పటికే పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో షకీల్‌ను పోలీసులు అరెస్ట్ చేయనున్నారు. ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో పంజాగుట్ట పోలీసులను మేనేజ్ చేసి తన కుమారుడిని కేసు నుంచి తప్పించే ప్రయత్నం చేశారంటూ షకీల్‌పై గతంలోనే పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో అతనిపై కూడా కేసు నమోదు అయ్యింది. కేసు నమోదు విషయం తెలిసిన షకీల్ ఇండియాకు రాకుండా దుబాయ్‌లోనే ఉండిపోయారు. ఇప్పుడు ఇండియాకు వచ్చాక ఎయిర్‌పోర్టు అధికారులు అదుపులోకి తీసుకుని హైదరాబాద్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు అక్కడకు చేరుకుని షకీల్‌ను అరెస్ట్ చేశారు. అయితే తల్లి అంత్యక్రియల కోసం మాజీ ఎమ్మెల్యేకు అనుమతించారు పోలీసులు. సాయంత్రం షకీల్‌ను అదుపులోకి తీసుకుని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించే అవకాశం ఉంది.

## సహాయకుని పొదుపు వాటా 600 రూపాయలను 800 గా పెంపునకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:** థిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా సహాయకుని వాటాగా చెల్లించే 600 రూపాయలను 800 చేయాలని వ్యవసాయ చేనేత శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావును అఖిల భారత పద్మశాలి సంఘం సెక్రటరీ జనరల్ గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి, అఖిల భారత పద్మశాలి సంఘం యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ ల ఆధ్వర్యంలో గురువారం సెక్రటేరియట్లో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ థిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా సహాయకుడు పొదుపు మొత్తం 600 నుండి 800 పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచంద్రరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ చిక్క వెంకటేశ్వర్లు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు కందగట్ల బిక్షపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తడక రమేష్, పద్మశ్రీ చింతకింది మల్లేశం అంకం పాండు, శ్యామల భాస్కర్, చెరుకు స్వామి, పోటబత్తిని రమేష్ తదితరులు పాల్గొన్నారు

## అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్,సీతక్క లు



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 10:** వాలంతరి (వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్), రాజేంద్రనగర్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క లు పాల్గొన్నారు, ఈ సమావేశంలో ఇనిస్టిట్యూట్ కార్యకలాపాలపై అధికారులతో మంత్రులు సమీక్షించారు, ఈ ఇన్స్టిట్యూట్ బలోపేతం కోసం అన్ని చర్యలుతీసుకొంటామని మంత్రులు ఉత్తమ్ ,సీతక్క లు



తెలిపారు , ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య అధికారులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు,

## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి ఫుట్ బాల్ ఆడిన సీఎం రేవంత్ రెడ్డి






**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 10:** పోలీసు అమరవీరుల సంస్మరణ దినం గత ఏడాది అక్టోబర్ 21 న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఆరు నెలల అతితక్కువ కాలంలో ప్రారంభమైంది. మంచిరేవులలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ స్కూల్ (YIPS) ను గురువారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూల్‌లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను ముఖ్య మంత్రి పరిశీలించారు. పిల్లలకు బోధనా సౌకర్యాలు, వారికి ప్రత్యేకంగా రూపొందించిన యూనిఫామ్‌లను పరిశీలించారు. యూనిఫామ్‌లతో పాటు కిట్లను పిల్లలకుఅందజేశారు. పిల్లల కోసం ప్రత్యేక బస్సును సీఎం ప్రారంభించారు. స్కూల్ మైదానంలో పిల్లలతో కలిసి సరదాగా కొద్ది సేపు సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. ఈ కార్య క్రమంలో ప్రజా ప్రతినిధులు,పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు,






## చెట్లను నరికివేస్తే చర్యలేవీ




తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘించి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో మూడు జింకలు చనిపోయాయని ఆధారాలతో సహా బయటకు వచ్చాయి. గూడును చెదరగొట్టడంతో దిక్కులేక కుక్కల దాడిలో జింకలు చనిపోయాయి. సల్మాన్‌ను ఒక జింకను చంపితే జైల్లో వేశారు. మరి మూడు జింకల మరణానికి కారణమైన రేవంత్ రెడ్డిపై న్యాయపరమైన చర్య తీసుకోవాలి కదా.. అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# సంపాదకీయం..

## కాంగ్రెస్ కులరాజకీయం ప్రమాదం!

కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్దంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకోతకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్ధికోసం పోరాడుతున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను. ఆదివాసీలను వారి కులాల పేరుతో ఆధునిక సమాజానికి దూరం చేయరాదు. ప్రజల్లో ఐక్యతకు మాత్రమే మనమంతా పనిచేయాలని గుర్తిస్తే మంచిది.

# 2025 వక్ఫ్ సవరణ' ముస్లిమ్స్ సంక్షేమానికి సోపానాలు




### వక్ఫ్ అంటే ఏమిటి ..?

వక్ఫ్ అంటే ఇస్లాంలో ఇస్లాంలోని మతపరమైన, మరియు దాతృత్వ కార్య క్రమాలకు అవసరమైన సంపదను వక్ఫ్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఉపయోగిస్తారు. వక్ఫ్ దానం చేసిన వారిని వాకీఫ్ ( దానకర్తలు ) అని, ఈ సంపదను పర్యవేక్షించడానికి నియమించబడిన వ్యక్తిని ముతవల్లి అంటారు. ఇస్లాంలో అతి ముఖ్యమైన పిల్లర్లలో జకాత్ ( ధార్మిక దక్షిణ ) వల్ల వక్ఫ్ సంపద ముస్లిం మానవ , మాధవ సేవకు ఉపయోగిస్తారు. వక్ఫ్ బ్రిటిష్ కాలం నుండి అనేక రూపాంతరాలు చెందింది. ముసాల్మాన్ వక్ఫ్ వాలిడేటింగ్ యాక్ట్, 1913, ముసాల్మాన్ వక్ఫ్ యాక్ట్ 1923, వక్ఫ్ యాక్ట్ 1954, సవరణలు 1959, 64,69, 1984 లో చేయడం జరిగింది. వక్ఫ్ 1954 యాక్టును మర్చి 1995 లో కొత్త యాక్ట్ చేయడం జరిగింది. అలానే 2013 లో సవరణలు ద్వారా వక్ఫ్ కు భారత దేశంలోని ఏ సంస్థకు లేని అధికారం ఇచ్చి అవినీతికి రాచమార్గం వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.

### వక్ఫ్ ఆస్తులు, వివరాలు..?

ప్రపంచంలో వక్ఫ్ కు అత్యంత ఆస్తులు ఉన్నది భారతదేశంలోనే. 2024 నాటికీ మొత్తం ఆస్తులు 9.4 లక్షల ఎకరాలు. వాటి విలువ దాదాపు 1.2 ల క్షల కోట్లు ( మార్కెట్ విలువ ఎక్కువే ) ఉన్నది. అందులో 5,32,819 ఎకరాలకు లెక్కలు లేవు లేదా కబ్జాలలో ఉన్నవి . ఇక సచార్ కమిటీ రిపోర్ట్ ప్రకారం వక్ఫ్ ఆస్తుల నుండి ఏడాదికి కనీసం 12,000 కోట్ల ఆదాయం రావాలె కానీ 2019లో 163 కోట్లు వస్తే, 2024 మొత్తం దేశంలో కేవలం 1.6 కోట్ల ఆదాయం రావడం ఒక హాస్యాస్పద సన్నివేశం. భారత దేశంలో రక్షణ రంగం, రైల్వేస్ తర్వాత అత్యధిక ఆస్తులు



డాక్టర్ బూర నర్సయ్య గౌడ్
భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు,
బీజేపీ నేషనల్ కౌన్సిల్ మెంబర్,
PMVKY తెలంగాణ స్టేట్ కన్వీనర్ .

ఉన్నది ఇస్లాం మతపరమైన వక్ఫ్ సంపద. అంగట్లో అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు, వక్ఫ్ పేద ముస్లింలకు ఒక వరం కావలిసింది కానీ ఇది ఒక శాపం అయింది.

### వక్ఫ్ బోర్డులో ఉన్న ప్ర9న సమస్యలు

1) అధికారం కొండంత, జవాబుదారీ శూన్యం : ముత్తవల్లి సర్వ అధికారాలు. అత్యంత అవినీతిమైన వ్యవస్థ. జవాబుదారీ తనం శూన్యం.
2) కబ్జాలు, కోర్ట్ కేసులు, బంధువులకు అప్పగింత
3) కోట్ల ఆస్తులు,పైసల్లో లీజు లేదా రెంటు. 30 ఏండ్లకు లీసులు
4) వక్ఫ్ బోర్డు సభ్యులలో అందరు ఒక సిండికేటే : మొత్తం ఆస్తులు ముస్లిం లోని లీడర్లు, నవాబులు, ఉన్నత వర్గాల హస్తగతం. అత్యధిక ఆస్తులు వారి హాస్పిటల్స్ , మెడికల్ కాలేజీలు , కమర్షియల్ బిల్డిం గ్స్ , అపార్ట్మెం ట్స్ ఇలా “అల్లా ఆస్తులు , అందరు హాంఫట్ ” చేసారు. 8,70,000 (8.7 లక్షల ) ఆస్తుల వివరాలకు బదులు కేవలం 3,30,000 ( 3.3 లక్షల ) ఉన్నవి, మిగతా వాటికీ లెక్కలు లేవు.
5) 2013 లో కాంగ్రెస్ పార్టీ గద్దె దిగేటప్పుడు సెక్షన్ 40 తెచ్చింది. ఇది ఒక రాజ్యాంగ ఉల్లంఘన సెక్షన్ 40 ప్రకారం ముత్తావలి, ఎలాంటి ప్రామాణికం లేకుండా భారతదేశ మొత్తాన్ని కూడా వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించే అవకాశం కల్పించారు. ఇంకా ఘోరమైన విషయం ఏమిటంటే , భారతదేశంలోని ఏ కోర్ట్ వక్ఫ్ ట్రిబ్యునల్ లేదా ముత్తవలి చర్యలను సమీక్షించే అవకాశం లేకుండా చేసారు.
6) వక్ఫ్ బోర్డులో ముస్లిం వెనకపడ్డ వర్గాలకు, స్త్రీలకు రిజర్వేషన్ లేనందున కేవలం ముస్లింలోని ఉన్నత వర్గాలకే ఆడిందిఆట పాడింది పాట అయింది.
7) వక్ఫ్ పై దేశంలో 40,000 కేసులు ఉంటె, అందులో 10,000 ముస్లిమ్స్ వక్ఫ్ పై వేసిన కేసులే.

### వక్ఫ్ బోర్డు సెక్షన్ 40 సృష్టిస్తున్న అరాచకం :

1) అధికారం కొండంత, జవాబుదారీ తనం శూన్యం. భారతదేశం మొత్తంలో కోర్టులకు పర్యవేక్షణకు అవకాశం లేని ఏకైక చట్టం అది.
3) తమిళ నాడు లోని ఒక గ్రామం ( తిరుచునాతీరు ) మొత్తం వక్ఫ్ ఆస్తి అని ప్రకటించారు.
4) సూరత్ లోని మునిసిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ , ఆవరణ మొత్తం మాదేనని వక్ఫ్ ప్రకటించింది
5) దేవ భూమి ద్వారకాలో బెట్ ద్వారకాలో రెండు ద్విపాలు వక్ఫ్ ప్రకటించింది
6) సూరత్ లోని శివ శక్తి సొసైటీలో రెండు ప్లాట్లు వక్ఫ్ అని ప్రకటించి అక్కడ ఒక మసీదు నిర్మాణం చేసారూ
7) తీరు చందూరు దేవాలయం 600 ఎకరాలు, బెంగళూరులో 600 ఎకరాలు, విజయపురి జిల్లా కర్ణాటకలో 1500 ఎకరాలు, కర్ణాటక దత్తపీట్ మందిర్ , కర్నటక పాళీపుర టెంపుల్ 600 ఎకరాలు , కేరళలోని క్రిస్టియన్ మిషనరీస్ ఆస్తులు, తెలంగాణలోని 4000 ఎకరాల ప్రభుత్వ , ప్రైవేట్ భూమి , అస్సాం మొరిగోవాన్ లో 400 ఎకరాలు, ప్రయాగరాజ్ లోని చంద్రశేఖర్ ఆజాద్ పార్క్, మహారాష్ట్రలోని మహాదేవ్ మందిర్, ఇలా 2013 లో 9.4 లక్షల ఎకరాలు ఉన్న వక్ఫ్ ఆస్తులను సెక్షన్ 40 అడ్డం పెట్టుకొని వివిధ రాష్ట్రాలలో 36 లక్షల ఎకరాలు ప్రభుత్వ, ప్రైవేట్ భూమి వక్ఫ్ ఆస్తులు అని ప్రకటించి ఒక మహా లిటిగేషన్ అవతారమెత్తింది.

### తెలంగాణ రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తులు, అవస్థలు విశ్లేషిద్దాం

తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఆస్తులు 77,538 ఎకరాలు, 33,929 ఆస్తులు, అందులో 57,423 ( 75%) ఎకరాలు కబ్జా, 3500 కేసులు , దాదాపు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం 4 లక్షల కోట్లు ఉన్న ఈ ఆస్తుల వలన వచ్చే ఆదాయం సున్నా. ఉదారణకు చార్మినార్ దగ్గర ఉన్న మదీనా కాంప్లెక్స్ అనే కమర్షియల్ కాంప్లెక్స్ వక్ఫ్ ఆస్తి, కోట్ల ఆదాయం వస్తున్నా వక్ఫ్ సంస్థకు ఇచ్చే రెంట్ ఏడాదికి 10,000 కూడా లేదు. తెలంగాణాలో కబ్జా అయిన భూముల్లో అత్యధికంగా బడా నేతల, బడా వ్యాపారుల ప్రైవేట్ మెడికల్ కాలేజీలు, ప్రైవేట్ హాస్పిటల్స్, ప్రైవేట్ విద్యాసంస్థలు, ఫంక్షన్ హాల్స్, కమర్షియల్ కాంప్లెక్స్ లు , కంపెనీలు ఉండటం విశేషం. కొన్ని నామ మాత్రం లీజు , అత్యధికంగా కబ్జా.అందుకే వీరి నుండి వ్యతిరేకత.

### సచార్ కమిటి ,వాటి సిఫార్సులు

2005 అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ సచార్ కమిటీ ముస్లిమ్స్ ఆర్థిక, సామజిక, విద్య ఎదుగుదలకు అధ్యాయానికి ఏర్పాటు చేసిన కమిటీ .

1) వక్ఫ్ ఆస్తుల నుండి ఏడాదికి కనీసం 12,000 కోట్ల ఆదాయం రావాలి, కానీ కేవలం 163 కోట్లు మాత్రమే వస్తుంది ( 2024 లో కేవలం 1.6 కోట్ల ఆదాయం )
2) ముత్తవాలి పనితీరు పారదర్శకంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి
3) రికార్డులు మొత్తం పారదర్శకంగా ఉండాలి
4) వక్ఫ్ బోర్డులో ఏ మతం వారు అయినా టెక్నికల్ నిపుణలను నియమించాలి
5) బోర్డులో మహిళలు, వెనకపడ్డ వర్గాలు, ముస్లింలలో ఉన్న ఇతర తెగలు ( షియా, అఘకాని, ఇస్మాలియాస్, బోరా ) స్థానం కల్పించాలి
6) జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారులను కౌన్సిల్ , బోర్డులలో స్థానం కల్పించాలి.
7) వక్ఫ్ బోర్డును ఫైనాన్సియల్ అడిట్ పరిధిలోకి తేవాలి.. ఈ సూచనలు కేవలం ముస్లింల అభివృద్ధి కొరకు సూచించినవి.

### ఇతర ఇస్లామిక్ దేశాలలో వక్ఫ్ ఎలా నిర్వహించబడుతుంది.

సౌదీ అరేబియా, టర్కీ, ఇరాక్, ఇరాన్, ఒమాన్, మలేసియా, ఇండోనేషియా లాంటి అనేక దేశాలలో ఇండియన్ కంటే వక్ఫ్ ఆస్తులు చాల తక్కువ. అలానే అత్యధిక దేశాలలో ప్రభుత్వ అధికార యంత్రాంగ పరిధిలోనే వక్ఫ్ నడుస్తున్నవి. ప్రత్యేక ప్రతిపత్తి అంటూ ఎక్కడ లేదు.

### యూనిఫైడ్ వక్ఫ్ నిర్వహణ, సాధికారత, సమర్థత మరియు అభివృద్ధి చట్టం (2025 ) ద్వారా ముస్లిం సమాజానికి కలిగే లాభాలు

- పారదర్శకత పెంపు: వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, డిజిటల్ రికార్డింగ్.
- ఆర్థిక సద్వినియోగం: వక్ఫ్ ఆస్తుల ఆదాయాన్ని సామాజిక, విద్యా అభివృద్ధికి వినియోగించడం.
- అక్రమ ఆక్రామణల నివారణ: ఆక్రమణలపై కఠినచర్యలు, చట్టపరమైన రక్షణ.
- పరిపాలనా సామర్థ్యం : వక్ఫ్ బోర్డుల పనితీరులో సమర్థత, సమన్వయం.
- మహిళలకు సమాన హక్కులు: వక్ఫ్ నిర్వహణలో మహిళా ప్రాతినిధ్యం. ముస్లిమ్స్ లోని వెనుకపడ్డ వర్గాలకు, అల్పసంఖ్యాక వర్గాలు అయిన షియా , అఘకాని, బోరా, ఇస్మాయిలి వర్గాలకు ప్రాతినిధ్యం.
- సాంస్కృతిక, సామాజిక అభివృద్ధి: పేద ముస్లింలకు విద్యా, ఆరోగ్య పరిరక్షణకు వక్ఫ్ ఆదాయం.
- తిరస్కరణ, ఆడిట్ వ్యవస్థ: వక్ఫ్ బోర్డుల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఫిర్యాదు అవకాశం.
- ఆడిట్ నివేదికలు ప్రజలకు అందుబాటులో ఉంచడం.

### ముగింపూ:

2025 వక్ఫ్ చట్ట సవరణలు ముస్లిం సమాజానికి ఆర్థిక, సామాజిక, విద్యా పరంగా మెరుగైన అవకాశాలు కల్పిస్తాయి. పారదర్శకత పెంపు, అక్రమ ఆక్రమణల నివారణ, మహిళలకు సమాన హక్కుల కల్పన వంటి మార్పులు సమాజ అభివృద్ధి దిశగా మంచి అడుగులు. ముగించే ముందు, ఇప్పటి వరకు వక్ఫ్ చట్టం కేవలం నాయకులకు, ధనిక వర్గాలకు, ఆక్రమణ దారులకు ఒక అడ్డాగా మారింది. అల్లాహ్ పేరుతో పేదవర్గాల చేరవలసిన ఫలాలు ధనిక ముస్లిం వర్గాలు కొల్లగొట్టాయి. మోడీ గారు అల్లాహ్ ఆస్తులు ముస్లిం వర్గాలలోని పేద వర్గాలు, మహిళలకు అందాలనే ప్రయత్నమే ఈ సవరణలు. ఇందు వలన హిందూసమాజానికి కానీ, ఇతర మతస్థులకు కానీ వచ్చే లాభం ఏమి లేదు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస అనే స్పూర్తే ఈ సవరణల ప్రధాన ఉద్దేశం.

# బయ్యారం ఉక్కు.. తెలంగాణ ప్రజల హక్కు..



తొనుపునూరి శ్రీకాంత్ గౌడ్
భారాస విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:**
బయ్యారంలో ఉక్కు పరిశ్రమను స్థాపించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వ ప్రకటనను బి.ఆర్.ఎస్వీ రాష్ట్ర కమిటీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం. 2014 రాష్ట్ర పునర్విభజన చట్టంలో భాగంగా బయ్యారం ఉక్కు పరిశ్రమను స్థాపించాలి. మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం, గూడూరు,గార్ల మండలాలతో పాటు ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలంలో 5,342 హెక్టార్లలో ఇనుప ఖనిజ గనులు విస్తృతంగా ఉన్నాయి. ఇండియాన్ బ్యూరో ఆఫ్ మైన్స్ వారి అంచనా ప్రకారం 16 లక్షల కోట్ల విలువైన సంపద ఉన్నదని చెప్పడం జరిగింది.2001 అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 63 ఎకరాల భూమిని స్థానికంగా ఉన్న గిరిజనులకు లీజుకి ఇవ్వడం జరిగింది.కానీ వారు ఎలాంటి తొవ్వకాలు జరపలేదు,అలాగే 2004లో వైస్సార్ ముఖ్యమంత్రి అయిన తరువాత పాత జీవోలను రద్దుచేసి ఏపీఎండీసీ మరియు రక్షణ ప్రయివేటు సంస్థతో ఒప్పందంలో భాగంగా సంయుక్తంగా జాయింట్ వెంచర్ తో తొవ్వలని అప్పుడే కుట్రలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక మార్లు ప్రైవేట్ రంగాలకు అప్పగించాలని చూసిన, పరిస్థితులు అనుకూలించక వెనెక్కి తగ్గారు, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏకంగా బయ్యారం ఉక్కును వైజాగ్ స్టీల్ ప్లాంట్ కి సరఫరా చేయాలని జీఓ తీసుకొచ్చాడు. అనేక మార్లు కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఆంధ్ర పెత్తందార్లు తెలంగాణ సంపదను దోచుకుంటు వచ్చారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత 2014 మే లో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్) ఆధ్వర్యంలో బయ్యారం ప్రాంతాన్ని సర్వే చేశారు. అప్పుడు పరిశ్రమ స్థాపనకు అనుకూలం అని రిపోర్ట్ ఇవ్వడంతో 2015 తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఆర్డర్ ఇవ్వడం జరిగింది. దాని తర్వాత అనేక మార్లు కేటీఆర్ ప్రధాన మంత్రిని,కేంద్ర మంత్రులను కలిసి పరిశ్రమను ఏర్పాటు చెయ్యాలని కోరిన వారు స్పందించలేదు. ఇప్పుడు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధ్యం కాదు అనడంతో కాంగ్రెస్, బీజేపీ ల బంధం మరోసారి బయటపడింది. పరిశ్రమ ఏర్పాటు ప్రక్రియను ప్రైవేటు సంస్థలకు ఇవ్వాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లోపాయకారి ఒప్పందం కుదిరింది .లక్షల కోట్ల సంపదను ప్రైవేట్ సంస్థలతో కలిసి జోడెద్దుల్లగా దోచుకోబోతున్నారు.కేంద్ర ప్రభుత్వం పరిశ్రమను ఏర్పాటు చేస్తే రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, మైన్స్ అండ్ జియాలజి లో డిగ్రీలు, పీజీలు చేసిన అనేక మంది పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులను కాలరాస్తూ, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు చేస్తున్న కుట్రలను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే మానుకోవాలని, అదేవిధంగా పరిశ్రమ ఏర్పాటు కాదనే మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

## నాలా పూడికతీత పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి ఏప్రిల్ 10 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పరికి చెరువు నుండి ఆల్విన్ కాలనీ 2వ, ఫేస్ మీదుగా పైప్ లైన్ రోడ్డు వరకు విస్తరించి ఉన్న ఓపెన్ నాలా, వరద నీటి కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కూకట్పల్లి సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డి.గోవర్ధన్ గౌడ్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఓపెన్ నాలా పూడికతీత పనులను మాన్సూన్ కు ముందుగానే పూర్తిచేస్తామని అన్నారు. వేసవి కాలంలోనే పనులు పూర్తిచేస్తే వర్షాకాలంలో వచ్చే వరద నీరు అంతా సజావుగా దిగువకు వెళ్ళిపోతుందని లోతట్టు ప్రాంత వాసులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, షౌకత్ అలీ మున్నా, ఎఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం ద్వారా పేదలకు లబ్ధి చేకూరుతుంది...

- విద్య కల్పన ఏకాంత్ గౌడ్...



**కూకట్ పల్లి ఏప్రిల్ 10 వెలుతురు:**
పేద ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని రంగారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షురాలు విద్య కల్పన ఏకాంత్ గౌడ్ అన్నారు. గురువారం శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ లోని సన్న బియ్యం లబ్ధిదారుడి నివాసంలో ఆమె భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యా కల్పన మాట్లాడుతూ తెలంగాణాలో పేదల ఇండ్లలో సంతోషాన్ని నింపే విదంగా ముందుకు సాగుతు ధనవంతులు తినే సన్నబియాన్ని ప్రతి పేదవాడు కూడా తినాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చిన నేపథ్యంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి జీతేందర్, నాయకులు సంపంగి యాదగిరి, నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు షాలిని జీతేందర్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బాటసింగారం పండ్ల మార్కెట్ కు భారీ గా వచ్చిన మామిడి కాయలు

- మామిడి రైతుల సమస్యలను తెలుసుకున్న చైర్మన్



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్,ఏప్రిల్ 10:**
మామిడి సీజన్ నేపథ్యంలో గురువారం నాడు రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లా పూర్ మెట్ మండలం బాటసింగారం లోని పండ్ల మార్కెట్లో జరుగుతున్న మామిడి పండ్ల క్రయ విక్రయాలను మార్కెట్ కమిటీ చైర్మన్ పరిశీలించారు, అలాగే అక్కడికి పండ్ల మార్కెట్ కు వచ్చిన మామిడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు అధికారులు , రైతులు పాల్గొన్నారు, అలాగే ఈ కార్య క్రమంలో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి మరియు మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులు అంజయ్య మేకం లక్ష్మి రఘుపతి రెడ్డి మచ్చేందర్ రెడ్డి నవరాజ్ బండి మధుసూదన్ గోవర్ధన్ రెడ్డి గణేష్ నాయక్ నరసింహా ఇబ్రహీం, అధికారులు పాల్గొన్నారు.

## బావి దగ్గర ఉరి వేసుకుని చనిపోయిన కావ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 10**
తెలియజేయునది. ఏమనగా పిర్యాదు అయిన బొబ్బిలి మల్లయ్య కూతురు కావ్య ను నిదనాపల్లీ గ్రామానికి చెందినా జినుకుల ఆంజనేయులు కు ఇచ్చి వివాహం జరిపించినారు. వారికీ ఇద్దరు కొడుకులు సంతానం కలరు. వారం రోజుల క్రితం నుండి మృతురాలు కావ్య ను తన భర్త అదనపు కట్నం గురించి వేదిచినాడని, తేది 08.04.2025 రోజు ఉదయం మృతురాలిని, తనభర్త కొట్టి ఇంటినుండి వెల్లిపోయినాడని, ఈ రోజు వరకు రాలేదని, మృతురాలు మానసిక వేదనకు గురై ఈ రోజు ఉదయం అందజ 08.00 గంటలకు ఎవరులేని సమయం లో బావి దగ్గర పశువుల దొడ్డిలో చున్ని తో ఐరన్ పైపుకు ఊరి వేసుకొని చని పోయినది. అని పిర్యాదు రాగా కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నానని రామన్నపేట ఎస్సై మల్లయ్య ఒక ప్రకటనలో తెలిపినారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### డిమాండ్ చేసిన బిజెపి నేతలు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 10 :**
మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డు పరిధిలో గురువారం రోజున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం దరఖాస్తుల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత వాటిని తుంగలో తొక్కిందని పేద ప్రజలు ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 4000 పింఛన్, ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తారని చెప్పి ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారన్నారు కానీ రేవంత్ రెడ్డి సర్కార్ హామీల అమలులో విఫలం అయిందని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామని, రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని బిజెపి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్, మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పన యాదవ్, మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ , వనం ధనంజయ, ఉడుగు యాదయ్య గౌడ్, గోషిక పురుషోత్తం, గట్టు మొగలయ్య, బడుగు కృష్ణ, తడక సురేఖ, గోషిక నీరజ, భావనాబుషి, ధనుంజయ, చింతకింది సంపత్, మారగోని గణేష్, పాశం భారత్, పాండాల కిరణ్, రాజపేట ప్రవీణ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన యువ ఎలక్ట్రిషన,ప్లంబర్ యూనియన్

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఏప్రిల్ 10:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ కోడూరు నరసింహ అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో యువ ఎలక్ట్రిషన్ ప్లంబర్ యూనియన్ విషయాన్ని గమనించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా యూనియన్ లో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా యువ ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ యూనియన్ తరపున ఎల్లవేళలా సహాయా సహకారాలు ఉంటాయని



తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉమర్ ఫరూక్,సురపల్లి జోహార్, దత్తు,అశోక్, తులసీదాసు, రాపర్తి గోపి,బద్దం లింగస్వామి, అచ్చిని రవి,పరుశురాం, శివ, శంకరయ్య, భుపేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామన్యుడితో కలిసి మెలగడమే ప్రజాప్రభుత్వం ధ్యేయం.



**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**
రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 10
మునిపంపుల గ్రామ వాస్తవ్యులైన మేకల కుమార్ అనే ఓ నిరుపేద లబ్ధిదారుని ఇంటిలో ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం భోజనం చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రభుత్వం కొలువుదీరిన అతి తక్కువకాలంలోనే అద్భుతరీతిలో ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజాధారణ పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం చేస్తున్న కృషిపట్ల లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా స్కూల్ డే వేడుకలు

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలంలో అంగన్‌వాడీ కేంద్రంలో గురు



వారం ఘనంగా స్కూల్ డే వేడుకలు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెడికల్ ఆఫీసర్ సింఫోనియా, అంగన్వాడీ సూపర్వైజర్ సద్గుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించాలని తల్లిదండ్రులను కోరారు. అదేవిధంగా మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందించాలని టీచర్లను ఆదేశించారు. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దుస్తులు ధరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వరూప, అంగన్వాడీ టీచర్లు కరుణ, రెహనా, తుల్లజమ్మ, రజిని, సరస్వతి, ఉమారాణి, ఆశ వర్కర్ మెరాజ్ బేగం, తల్లిదండ్రులు, అంగన్వాడీ ఆయాలు, గ్రామస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

## వెల్లంకి ప్రజల కృతజ్ఞతలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 10**
మండలం వెల్లంకి గ్రామంలో 50 కెవిఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తో, 12వ వార్డులో తీవ్ర సమస్య ఏర్పడినది. ఈ సమస్యను గ్రామ మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం కు సమస్యను వివరించారు. వెంటనే స్పందించి చౌటుప్పల్ విద్యుత్ డిఈఈ అధికారితో, రామన్నపేట ఏఈ అధికారితో మాట్లాడి 100 కే.వి.ఏ ఫార్మర్ ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరించారు. సమస్య పరిష్కారం కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంకు, చౌటుప్పల్ డీఈఈ అధికారికి, రామన్నపేట ఏఈ కి, గ్రామ లైన్మెన్ కు మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

- కొమ్మాయిగూడెం గ్రామంలో సిపిఎం నిరసన



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 10**
గ్రామం కోమ్మాయిగూడెం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులు పెడుతుందని సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు,కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్ అన్నారు. కొమ్మాయిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్యాస్ సీలిండర్ తో నిరసన తెలిపారు. పెరిగిన గ్యాస్ ధర మూలంగా సాధారణ ప్రజలు ఇల్లు కడవలసిన పరిస్థితి నెలకొన్నదని, ప్రతిరోజు పెంచుతూ సామాన్యుల నడ్డివిరుస్తుందని అన్నారు. వెంటనే పెంచిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను తగ్గించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పొట్లచెరువు నాగయ్య,సాగర్ల శేఖర్, గుణగంటి మల్లేశం,శానగొండ రాము, ఆకిటి మల్లేశం, జాల లక్ష్మయ్య,మహిళా శాఖ కార్యదర్శి ఎర్ర సుమలత,పొట్ల చెరువు గాయత్రి, సాగర్ల అండాలు,కొత్త లక్ష్మమ్మ, వీరమల్ల ఎంకమ్మ,జల్లెల పార్వతమ్మ,జల్లెల బొందమ్మ, తొండ మంజుల, మోర సంధ్య, ఐలాపురం లక్ష్మమ్మ, ఆకిటి బుచ్చమ్మ, పోషగోని మమత, పోషగొని ఐలమ్మ, బుర్ర పుష్ప, వీరమల్ల రూప, బాతరాజు లలిత, మోటే భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల అభివృద్ధి కొరకు 30 కోట్లు మంజూరు చేయాలి

### కామ్రేడ్ రెబ్బసు రాములు సిపిఐ జిల్లా నాయకులు రామన్నపేట యాదాద్రి జిల్లా

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 10**
నియోజకవర్గం రద్దు అయినకా నుండి అభివృద్ధి చెందడంలో ఆమడ దూరంగా ఉన్నది. రామన్నపేట మండలంలోని గ్రామాలలో రోడ్లు సరిగా లేక, కొన్ని గ్రామాలకు సిసి రోడ్లు కూడా లేక, ఉన్న సిసి రోడ్లు శిథిల వ్యవస్థ గా మారినై మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లాలన్న గ్రామాలలో ఉన్న ప్రజలు విద్యార్థులు రామన్నపేట మండల కేంద్రానికి రావాలన్న, విద్యార్థులు పరీక్షలు రాయాలన్నా బస్సు సౌకర్యం లేదు విద్యార్థులు గాని ప్రజలు గాని ప్రైవేటు వాహనాలను తీసుకొని రావడం జరుగుతుంది. గ్రామాలలో మంచినీటి ట్యాంకులు శిథిల వ్యవస్తంగా
మారినవి ఇట్టి పరిస్థితుల్లో, మండల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 30 కోట్లు కేటాయించి, అభివృద్ధి చేయాలని కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కమిటీ మరియు జిల్లా నాయకులు రెబ్బసు రాములు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో ఎండాకాలం తీవ్రంగా ఉన్న చేత భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. మూసి కాలువల నీరు తగ్గిపోయింది. గతంలో నిర్మించిన మంచినీళ్ల ట్యాంకులు మూసి కాలువల కలవర్టులు పూర్తిగా దెబ్బతిన్నాయి. పంట పొలాలు ఎండుతున్న తరుణంలో రైతులు ప్రైవేట్ నీళ్ల ట్యాంకుల ద్వారా పంట పొలాలకు అందిస్తున్నారు. రామన్నపేట నుండి అమ్మనబోలు వరకు రోడ్డు వెడల్పు లేక ఎన్నారం నుండి బాచుపల్ల సూరారం తుర్కపల్లి అమ్మనవోలు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు నిధులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే నిధులు కేటాయించి ఎన్నారం వరకు తురకపల్లి అమ్మనుబోలు వరకు రోడ్డు అభివృద్ధి చేయాలని సూరారం గ్రామ పరిధిలో, బాచుపుల తుర్కపల్లి కలిపి సూరారంలో పల్లె దాబాఖానా ఏర్పాటు చేయాలని అదేవిధంగా మండలంలో మారుమూల గ్రామాలైన నిదాన పెల్లి లక్ష్మాపురం సర్ నేను గూడెం ఉత్తర గ్రామాలలో పల్లె ధాబాకానులు ఏర్పాటు చేయాలి గత ప్రభుత్వం నుండి ఈ ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు కావస్తున్న గ్రామాలలో అభివృద్ధి లేదు ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాలే గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో సర్పంచులు తన సొంత నిధులతో కొన్ని కొన్ని అభివృద్ధి చేసిన వారికి ఇప్పటివరకు నిధులు రాక అనేక మంది కుటుంబాలు వీధిన పడ్డారు. ఈ రామన్నపేట నియోజకవర్గం ఏర్పడిన నాటు నుండి కమ్యూనిస్టు యోధులు ఆరుట్ల రామచంద్రారెడ్డి నుండి కాశీరాం కొమ్ము పాపయ్య, గుర్రం యాదగిరి రెడ్డి ,పురుషోత్తం రెడ్డి, ఈ రామన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు మండల కేంద్రంలో, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ దవాఖానగా ఇప్పటివరకు కొనసాగుతుంది. ఈ దావాఖాలను వంద పడకల దావకాన కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజా సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ సోదర వామపక్ష పార్టీ అయిన సిపిఎం తో కలిసి అనేక పోరాటాలు సాగించి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు. గతంలో సిపిఐ ఎమ్మెల్యేగా ఉన్న క్రీస్తు శేషులు గుర్రం యాదగిరి రెడ్డి పరిధిలో, ఈ మండల కేంద్రంలో ఒక డిగ్రీ కళాశాల కావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేక భవనం కావాలని నియోజకవర్గం పరిధిలో మండలాల యువకులకు ఉపాధి కోసం రామన్నపేటలో ఒక ఇండస్ట్రియల్ ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ అనేక పోరాటాలు చేసి ఎమ్మెల్యే యాదగిరి రెడ్డి ద్వారా అప్పటి ముఖ్యమంత్రులు కోట్ల విజయ భాస్కర్ రెడ్డి కి, వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రామన్నపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇండస్ట్రియల్ మంజూరు చేపించి, శంకుస్థాపన చేసినారు. డిగ్రీ కళాశాల మాత్రమే కొనసాగుతుంది. కంపెనీ శిలాఫలకం మట్టిలో కలిసిపోయింది. తదుపరి భువనగిరి రోడ్డులో రామన్నపేట చెరువులో ప్రభుత్వ జూనియర్ కళాశాల కావాలని యువకులకు విద్యార్థులకు క్రీడా ప్రాంగణం కావాలని ఇక్కడ ఒక మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని పోరాటం చేసి జూనియర్ కళాశాలకు మినీ స్టేడియానికి క్రీస్తు శేషులు ముఖ్యమంత్రులు వైయస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసినారు కానీ అది అనివార్య కారణాల వల్ల ఆగిపోయింది. అందుకు ఇప్పటి ఈ ప్రాంత ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మినీ స్టేడియానికి ఇక్కడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మంజూరు చేయించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ ప్రాంత ఎమ్మెల్యే ని కోరుతున్నాం. మరొక దిక్కు ధర్మారెడ్డి పిల్లాయి పెల్లి కాలువ ప్రభుత్వాలు నిధులు మంజూరు చేసిన కానీ డబ్బులు విడుదల కాకపోవడం మరి ఈ ప్రాంత రైతుల అనేక ఇబ్బందులు పడుతున్నారు అందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రామన్నపేట మండలం ఆధ్వర్యంలో, అతి త్వరలో మండల నాయకత్వం గ్రామ గ్రామాన వెళ్లి క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు రేషన్ కార్డులు రాజీవ్ వికాసం పథకం ద్వారా తక్షణమే నిధులు మంజూరు చేయించి,




ప్రాజెక్టులు నిర్మించాలని ఇలాంటి సమస్యలపై సిపిఐ మండల కమిటీ విధివిధాలను అతి త్వరలో పార్టీ ఎజెండా ద్వారా ఎమ్మెల్యే వీరేశం కి దృష్టికి సిపిఐ పార్టీ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఈ మండల అభివృద్ధి అయ్యేంతవరకు ప్రజల పక్షాన సిపిఐ పార్టీ పోరాటం సాగిస్తాం. సమస్యలు పరిష్కరించకపోతే, పోరాటాలు చేయడానికి అయినా సిపిఐ పార్టీ మండల కమిటీ డిమాండ్ చేస్తుంది. అందుకు ఎమ్మెల్యే వారి చరవతో ఈ సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా నాయకులు కామ్రేడ్ రెబ్బస్ రాములు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరుతూ తెలిపారు.

# చలో వరంగల్ సభను విజయవంతం చేద్దాం

- **జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు**

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:**





వరంగల్ ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయలో స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన గొడ పత్రిక ను డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ...ఈనెల 27న ఎల్కతుర్తి బిఆర్ఎస్ రచోత్సవ సభకు జహీరాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 5 వేలకు పైగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళు తున్నారని అన్నారు. తెలంగాణ ను అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ దేనని, పదేళ్ల కేసీఆర్ పాలన దేశంలో నంబర్ వన్ గా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని పాలించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి గెలిపించి పెద్ద తప్పు చేశామని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజల భవిష్యత్ గురించి దిశా నిర్దేశం చేయనున్నారని, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జడ్పీటీసీ స్వప్న భాస్కర్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహిద్దీన్, మాజి కౌన్సిలర్ అబ్దుల్లా, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, యువ నాయకులు మిథున్ రాజ్, నాయకులు గణేష్ , చంద్రయ్య,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్లో తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ అధికారులు

- **కవరేజ్ కు వచ్చిన విలేఖరి ఫోన్ లాక్కున్న సిఐ కారు డ్రైవర్**
- **కారు డ్రైవర్ తీరుపై మండిపడ్డ విలేకరులు**

**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 10:**


ఎక్సైజ్ అధికారులతో పాటు తనిఖీకి వచ్చిన ఎక్సైజ్ సీఐ కారు డ్రైవర్ కవరేజ్ కి వచ్చిన విలేఖరి ఫోన్ లాక్కోవడాన్ని మండల విలేకరులు తప్పు పట్టారు. మండల పరిధిలోని రంగంపేటలో



గల వైన్స్లో సాధారణ తనిఖీలు నిర్వహించడానికి ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బంది వచ్చారు. వారు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ విలేఖరి ఫోటోలు తీస్తుండగా సీఐ నాగేశ్వరరావు అద్దె కారు డ్రైవర్ సదరి విలేకరి ఫోన్ లాక్కున్నాడు. విషయం తెలిసిన పలువురు విలేకరులు ఘటన స్థలానికి చేరుకుని డ్రైవర్ గా పనిచేస్తున్న ఓ ప్రైవేట్ వ్యక్తి విలేకరి ఫోన్ లాక్కోవడం ఏంటని మండిపడ్డారు. కాగా కారు డ్రైవర్ ను మధ్యవర్తిగా ఉంచుకొని గత కొన్ని సంవత్సరాలుగా మెదక్ ఎక్సైజ్ కార్యాలయ సిబ్బంది వైన్స్ దుకాణాల యజమానుల వద్ద నుండి, కల్లు దుకాణాల యజమానుల నుండి మామూలు వసూలు చేస్తున్నట్లు గతంలో అనేకమార్లు ఆరోపణలు వచ్చాయి. గురువారం ఎక్సైజ్ అధికారుల రంగంపేట వైన్స్ లో తనిఖీ చేస్తుండగా ప్రైవేటు వ్యక్తి అయిన డ్రైవర్ సైతం అధికారులతో కలిసి వైన్స్ గోదాంలోకి వెళ్లి



తనిఖీ చేయడం గతంలోని ఆరోపణలకు బలం చేకూర్చింది. ఎక్సైజ్ అధికారుల దాడులకు సంబంధించి కళ్ళు దుకాణాల యజమానులకు, బెల్టు దుకాణాల నిర్వాహకులకు ముందస్తు సమాచారం ఇస్తూ దుకాణాల నిర్వాహకులకు , ఎక్సైజ్ అధికారులకు మధ్యవర్తిగా వ్యవహరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.



## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 10:**

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర సమరయోధులను అవమానపరుస్తున్నారని, కాంగ్రెస్ చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు, రాజ్యాంగపు విలువలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా గ్రంథాలయాల చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్రపటాలతో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశాన్ని, అంబేద్కర్ సామాజిక స్పృహను ప్రజలలో తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భవాని, కూల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అనిల్, రాజు, దాడిగా నరేష్, నాయకులు, యూత్ కాంగ్రెస్, %చీూఖ×% నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## ఘనంగా మాజీ జడ్పిటిసి స్వప్న భాస్కర్ జన్మదిన వేడుకలు

- **కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు తదితరులు...**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల మాజీ జడ్పిటిసి స్వప్న భాస్కర్ జన్మదిన సందర్భంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కేక్ కటింగ్ నిర్వహించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, పాక్స్ చైర్మన్ మచ్చెందర్, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మొహిద్దీన్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, యువ నాయకులు మిథున్ రాజ్, నాయకులు గణేష్ , చంద్రయ్య, దీపక్ తదితరులు పాల్గొన్నారు.ద

## వేసవి సెలవుల్లో పదో తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా ఉండేలా చూడాలి

- **నాంపల్లి లోని జేడీ కార్యాలయంలో విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:**



వేసవి సెలవుల్లో పదో తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించకుండా ఉండేలా చూడాలని కోరుతూ నాంపల్లి లోని జేడీ కార్యాలయంలో విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్దులు చదువుల పట్ల విసుగు చెందే అవకాశం ఉంది, అంతేకాకుండా ఆత్మహత్యలు చేసుకునే ఉంది కాబట్టి వేసవి సెలవులను విద్యార్థుల విశ్రాంతి కోసం,సరదా కోసం ఉపయోగపడేలా ఉండాలి. ఇప్పటికే హైదరాబాద్ లోని కార్పొరేట్ స్కూల్స్ తొమ్మిదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులను జైల్లో బంధించినట్లు బధించి బలవంతంగా ఇబ్బందులు పేడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రవి కిరణ్ ఉన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల సభాస్థలని పరిశీలించిన బీసీ నేతలు...

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:**



బడుగుల పితామహుడు సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే 199వ జయంతి ఉత్సవాలను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జయంతి ఉత్సవాల చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమం సందర్భంగా హైదరాబాదులోని ఫిలింనగర్ చౌరస్తాలో రేపు జరిగే జయంతి ఉత్సవాల మరియు మహాత్మా జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ సభాస్థలిని బీసీ నేతలు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కనకాల శ్యాం కుర్మా తో కలిసి సభాస్థలని పరిశీలించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఫిలింనగర్ చౌరస్తాలో మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించుకోవడం ముందు తరాలకు ఆదర్శంగా ఈ విగ్రహాలు స్ఫూర్తి నింపేలా ఉంటాయని వారన్నారు, సమాజంలో అన్నగారిన వర్గాల బడుగు వర్గాల రూప రేఖలు మార్చినటువంటి ఈ మహనీయుల జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా వాడవాడల నిర్వహించి సమస్త సమాజానికి దారి చూపినటువంటి ఈ మహనీయుల జీవిత చరిత్రలను రాబోయే తరాలకు అందించే విధంగా జయంతి ఉత్సవాలను వర్ధంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని చెప్పి వారు కోరారు.... కార్యక్రమంలో బీసీ యువజన సంఘం ఉపాధ్యక్షులు రావులకోల్ నరేష్ ప్రజాపతి, పానుగంటి విజయ్ గౌడ్, నాగరాజు గౌడ్, నరేష్ రాములు నరసింహులు రాముడు శ్రీశైలం తదితరులతో కలిసి పరిశీలించడం జరిగింది....

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు ఎంతో అవసరం.

- ఎల్బీనగర్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఈ ఆనందం మరియు ఈ. రాములు



**ఎల్బీనగర్ వెలుతురు ఏప్రిల్ 10:**
వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆనందం అడిషనల్ ఎస్పీ రిటైర్డ్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరి ఎర్రవల్ల రాములు అన్నారు. మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనందం మాట్లాడుతూ... వేసవికాలంలో బాటసారులు తాగేందుకు గుక్కెడు నీరు లభించక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ డబ్బులు పెట్టుకొని మంచినీళ్ళ బాటిళ్లు కొని తాగే స్తోమత అందరికి ఉండదు కాబట్టి వచ్చిపోయే వాహనదారులు, పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఎల్ బీ నగర్ రింగ్ రోడ్ లో ఏర్పాటు చేయడం సంతోషకరమని నిర్వాహకులను వారు అభినందించారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని గెలిచేందుకు మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఎల్బీనగర్ ప్రధాన కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రజల దాహార్తిని తీర్చాలని ఆలోచన రావడం హర్శించదగ్గ విషయం ఈరోజుల్లో ఎవరి స్వార్థంతో వాళ్లు బతుకు తుంటే ఈ ఎండాకాలంలో పది మందికి మంచినీరు పోయాలని ఆలోచన రావడం అలాగే పది మందికి సేవ చేయాలని సహృదయంతో ఫౌండేషన్ సభ్యులు ముందుకు రావడం చాలా సంతోషం వేసవి తాపం తారలేక పక్షులు మనుషులు ఎండకు విలవిలలాడుతున్నాయి అలాగే దాహంతో ఉన్న బాటసారి తన దప్పిక తీర్చాలని పది మందికి సేవ చేయాలని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగ్గ విషయం, ఈ ప్రధాన కూడలి నాలుగు రోడ్లు ఎల్బీనగర్ టు హయత్ నగర్ మరియు ఎల్బీనగర్ టు ఉప్పల్, ఎల్బీనగర్ టు మహబూబ్నగర్ అలాగే ఎల్బీనగర్ టు కోటి బస్టాండ్ కు వెళ్లే ప్రధాన కూడలి కావడం సంతోషించ విషయం అందులో ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ దాతృత్వాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు చాటుకున్నారు ఈ రోజుల్లో ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అంత మామూలు విషయం కాదు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ భారాన్ని మోయాల్సి ఉంటుంది, నాలుగు నెలలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రతినిధులకే దక్కుతుందనీ ఫౌండేషన్ ప్రతినిధులను పలువురు వచ్చిన అతితులు హర్షించారు. మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ చలివేంద్రం మా ఒక్కరి కోసం కాకుండా పదిమందికి సేవ చేయాలనే సంకల్పంతో ఈ ఎల్బీనగర్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయడం జరిగిందని దీని వెనకాల ప్రతి ఒక్కరి కృషి ఉందని ఈ ఫౌండేషన్ ప్రారంభం చేసిన అతిరథ మహారధులకు ఫౌండేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ అధ్యక్షులు సి.దస్తయ్య, వైస్ ప్రసిడెంట్ మండల డానియల్, ప్రధాన కార్యదర్శి ఆనపోసల రామస్వామి, మహమ్మదాబాద్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు ఈ పవన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ అప్పగల్ల నర్సిములు, అణ్వేష నేత్రం ఎడిటర్ గోళ్ళ రమేష్, ధర్మగంట ఎడిటర్ శంతయ్య. పాక్స్ ఛైర్మెన్ గట్ల కేశవరెడ్డి, scrps స్టేట్ యూత్ వింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగం మహేశ్, వెంకటేష్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించాలి

- మహేందర్ రెడ్డి బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు



**వెలుతురు, ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 10:**
భారతీయ జనతా పార్టీ వీర పట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి అధ్యక్షతన బీజేపీ క్రియశిలా సభ్యుల సమావేశం గురవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహేందర్ రెడ్డి బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదురుకోవడానికి బీజేపీ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు , అలాగే ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నేతలకు దిశ నిర్దేశం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి బోసుపల్లి ప్రతాప్ రాష్ట్ర బీజేపీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు దండే శ్రీశైలం దొండ రమణ రెడ్డీ స్వామి గౌడ్, నర్సింహా గుండ్ల బాలశివడు గౌడ్, టీ శ్రీనివాస్. నర్సింహా, విష్ణు వర్ధన్ రెడ్డి,రమేష్ చారీ, శ్వేతా శ్రీనివాస్ రెడ్డి ,విఠల్ రెడ్డి, శ్రీహరి. జి, వేణుగోపాల్ రెడ్డి, బాలరాజ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఏసీబీ వలలో చిక్కిన భద్రాచలం పోలీస్ ఇన్స్పెక్టర్ రమేష్ మరో ఇద్దరు వ్యక్తులు

**వెలుతురు, భద్రాచలం ఏప్రిల్ 10:**



కంకర రవాణా చేస్తుండగా పోలీసులు అడ్డగించి ఫిర్యాదుదారుడి వాహనాన్ని ఎటువంటి కేసు కానీ లేదా చట్టపరమైన విధానం లేకుండా పోలీస్ స్టేషన్ నుండి విడుదల చేసేందుకు రూ.30,000/- వేలు లంచం డిమాండ్ చేసి, బాధితుడి అభ్యదన మేరకు రూ.20,000/- లకు తగ్గి లంచం ఫోన్ పే ద్వారా తీసుకున్నందుకు భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం రక్షకభటనిలయ అధికారి, ఇన్స్పెక్టర్ - బి. రమేష్ & కానిస్టేబుల్ - సి.హెచ్. రామారావు మరియు ప్రైవేట్ వ్యక్తి - డి. కార్తీక్ లపైన క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు నమోదు చేసిన తెలంగాణ అనిశా అధికారులు. ఈ కేసుకు సంబంధించి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోంది,అలాగే రాష్ట్రంలో ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే ప్రజలు దయచేసి తెలంగాణ అవినీతి నిరోధక శాఖ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేయండి. అంతే కాకుండా వివిధ సామజిక మధ్యమాలయిన వాట్సాప్ (9440446106), ఫేస్ బుక్ (Telangana ACB) మరియు ఎక్స్ (TelanganaACB) ద్వారా కూడా తెలంగాణ అనిశా ను సంప్రదించవచ్చును. ఫిర్యాదుధారుల / బాధితుల వివరములు గోప్యంగా ఉంచబడుతాయని ఏసీబీ అధికారులు తెలిపారు,

# ఎస్సీ సామాజికవర్గంలో పుట్టడమే నేరమా....?

- బర్కత్ పుర ఆర్టీసీ డిఎం మంజులరెడ్డి..అటెండర్ పై వేధింపులు ఆపి, వెంటనే విధుల్లోకి తీసుకోవాలి
- బర్కత్ పుర ఆర్టీసీ డిపో డిఎం అటెండర్ సుమిత్ర ఆవేదన....

**వెలుతురు, హైదరాబాద్ 10ఏప్రిల్:**



బర్కత్ పుర ఆర్టీసీ డిపోలో అకార ణంగా తొలగించిన డీఎం అటెండర్, స్వీపర్స్ లను వెంటనే విధుల్లోకి తీ సుకోవాలని బాధితులు ఆర్టీసీ ఉ న్నతాధికారులను వేడుకున్నారు. గత ఎన్నో ఏండ్లుగా బస్ డిపోలో అటెండర్, స్వీపర్లుగా పనిచేస్తు న్నామనీ, ఇటీవలే కొత్త కాంట్రాక్టర్ గా మల్లారెడ్డి మమ్మల్ని విధులో నుంచి తొలగించినట్లు వారు పేర్కొ న్నారు. గురువారం బర్కత్ పుర లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితు రాలు అటెండర్ సుమిత్ర, స్వీపర్స్ నాగమల్లేశ్వరి, రుక్మిణి మాట్లాడారు. గత 6సంవత్సరాలుగా అటెం డర్ గా, 10 సంవత్సరాలపాటు స్వీపర్ గా విధులు నిర్వహిస్తున్న ప్పటికీ ఇప్పటివరకు తనపై ఎలాం టి అభియోగాలు లేవని అన్నారు. డిపో మేనేజర్ మంజుల.. రెడ్డి సా మాజిక వర్గానికి చెందిన మహిళా కావడంతో, ఎస్సీ కుటుంబానికి చెందిన వాళ్ళమని చిన్నచూపు చూస్తుందని వారు వాపోయారు. మా డ్యూటీ మేము చేయడంతో పాటు మాతో, మరుగు దొడ్లు శుభ్రం చేయించడం, డిపో మేనేజర్ మం జుల పిల్లల సంరక్షణ బాధ్యతలు, సొంత పనులు చేయించుకుంటు న్నారని వారు ఆరోపించారు. ఈ విషయమై 8నెలల పాటు విసుకు చెంది డిఎంను, అధికారులను అడగడం, 3నెలలుగా మాకు జీతాలు రాలేవని అడిగినందుకు ఉద్దేశపూర్వకంగా కక్షకట్టి నూతన కాంట్రాక్టర్ మల్లారెడ్డి రావడంతో తమని విధుల నుంచి తొలగించా రని అటెండర్, స్వీపర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డీఎం.. అటెండర్ అయినా సుమిత్రను, ప లువురు స్వీపర్సులను విధుల్లోకి తీసుకోనీ, భవిష్యత్తులో తమపై ఎలాంటి వేధింపులు లేకుండా చూడాలని కోరారు. లేని పక్షంలో న్యాయపోరాటం చేస్తానని ఆమే హెచ్చరించారు. నాకు జరిగిన ఈ అన్యాయం తమ తోటి అటెండర్స్ కు, స్వీపర్స్ కు జరగకూడదనీ, ఆర్టీసీ ఉన్నతాధికారులకు తెలియా లని ఉద్దేశంతో నేను నా బాధను విలేకరుల సమావేశంలో చెబుతు న్నానునని ఆమే వెల్లడించారు.

# ప్రజాకోణంలో సంస్కరణలు

- 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమల్లోకి స్లాట్ బుకింగ్
- స్లాట్ బుకింగ్ కు అనూహ్య స్పందన
- మొదటి రోజు 626 రిజిస్ట్రేషన్లు
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి





చిక్కడపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మొదటిగా స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న కొనుగోలుదారునికి డాక్యుమెంట్ అందజేస్తున్న స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ డిఐజి సైదిరెడ్డి



మేడ్చల్ , మల్కాజ్‌గిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మొదటిగా స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న కొనుగోలుదారునికి డాక్యుమెంట్ అందజేస్తున్న స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ డిఐజి మధుసూధనరెడ్డి, మేడ్చర్ జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్ తదితరులు



రంగారెడ్డి జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మొదటిగా స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్న కొనుగోలుదారునికి డాక్యుమెంట్ అందజేస్తున్న స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ డిఐజి రంగారెడ్డి , ట్వింకిల్ జాన్ , జిల్లా రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి తదితరులు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:**
ప్రజలకు సులువుగా న్యాయమైన, వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం నుండి స్లాట్ బుకింగ్ విధానం అమలు లోకి వచ్చిందని ఇక్కడ వచ్చే ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తామన్నారు. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏవిధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండాలని అధికారులకు సూచించారు. తొలిరోజు స్లాట్ బుకింగ్ అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌పై ప్రజలలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొలిరోజు గురువారం నాడు 626 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చొనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుండడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ registration.telangana.gov.in స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆరోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. స్లాట్ బుకింగ్ ద్వారా అపాయిమెంట్ తేదీ, సమయాన్ని కూడా ముందే తెలుసుకోవచ్చునన్నారు. నిర్దేశిత తేదీ, సమయంలో ఎటువంటి హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేసుకోవచ్చు అన్నారు. కొనుగోలుదారులు, అమ్మకం దారులు, సాక్షులు తగిన సమయంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకోవడానికి వీలు కలగనుంది. పారదర్శకతతో మధ్యవర్తుల ప్రభావానికి తెరపడనుందన్నారు.

### స్లాట్ బుకింగ్ అనుభవాలు

#### స్లాట్ బుకింగ్ విధానం అద్భుతంగా ఉంది

**- గట్టు శ్రీనివాస్ (మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్)**

గురువారం నాడు మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ ఆస్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకున్నారు. ఈ నూతన విధానం క్రయ విక్రయదారులకు చాలా సౌకర్యంగా ఉంది. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకుని నిర్ణీత సమయానికి వెళ్లాం, తొలిరోజైనప్పటికీ కేవలం 20 నుంచి 30 నిమిషాల వ్యవధిలో పూర్తయింది. తామే రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌లో డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేశాం, అన్నీ ఆన్‌లైన్‌లోనే జరిగినందున ఎక్కడా ఇబ్బంది పడలేదు, మాకు పూర్తిగా సమయం ఆదా అయింది. ఎక్కడా అసౌకర్యం లేదు. రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది చాలా సేవాభావంతో సహకరించారు. ఈ కొత్త స్లాట్ బుకింగ్ విధానం చాలా బాగుంది. అధికారులపై వత్తిడి కనిపించలేదు. ఎటువంటి అదనపు ఖర్చులు లేకుండా సులభంగా సాగిందని శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

#### అప్పుడు 3 గంటలు ఇప్పుడు అరగంట లోపే

**- సి.స్వాతి (వల్లభ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు)**

స్లాట్ బుకింగ్ విధానంలో మార్ట్‌గేజ్ ( తనఖా) రిజిస్ట్రేషన్ చాలా సులువుగా సాగింది. ఆస్తి మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాము. 20 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకొని బయటకు రావడం జరిగింది. మూడు నెలల క్రితం ఇదే ఆఫీసులో రిజిస్ట్రేషన్‌కు వస్తే 2 నుంచి 3 గంటల సమయం పట్టింది. ఈ స్లాట్ బుకింగ్ తోటి సమయం ఆదా అవుతుంది. అనుకునే సమయానికి పనిపూర్తి చేసుకొని స్వంతపనులకు వెళ్లడానికి ఈజీ అయింది.

#### కొత్త విధానం కొనసాగించండి

**- ఘన శ్యామ్ పటేల్ ( శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్)**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తొలిరోజున కొంత సమయం తీసుకున్నా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాఫీగా సాగింది. శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం నా ఫ్లాట్‌ను మరొకరికి రిజిస్ట్రేషన్ చేయించాను. మొత్తం ప్రక్రియ చాలా వెసులుబాటుగా, సమయం ఆదా చేసేవిధంగా ఉంది. నన్ను నిర్ధిష్ట సమయానికి పిలిచినప్పటికీ కొన్ని డాక్యుమెంట్ల సమర్పణ, సమాచార పూరణ సక్రమంగా లేనందున సుమారు గంటకుపైగా ఆలస్యం జరిగింది. ఈ విషయంలో రిజిస్ట్రార్ కార్యాలయం తరపున ఎటువంటి జాప్యం లేదు. క్రయ విక్రయదారులు పూర్తి అవగాహన పెంచుకుంటే కేవలం అరగంటలోగానే పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. కార్యాలయంలో ఎటువంటి అవినీతి, రద్దీ లేకుండా సాగిన ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగించాలి దీనివలన ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కార్యాలయ సిబ్బంది నుంచి సహకారం, మార్గదర్శకత్వం లభించాయి. అందువలన తాము ఎక్కడా ఇబ్బంది పడలేదని ఘనశ్యామ్ పటేల్ చెప్పారు

# మాతృ మరణాలు జరగకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- ఏఎన్ఎం, ఆశా లు తరచుగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ఫాలో అప్ చేయాలి
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:**
జిల్లాలో మాతృ మరణాలు జరగకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గర్భిణీలకు తగు సూచనలు, సలహాలు, చికిత్స అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్య ఆరోగ్యశాఖ వైద్యులను, సిబ్బంది కి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాతృ మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో అయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గర్భిణీ స్త్రీల ( జనన పూర్వ సంరక్షణ) సేవలు మెరుగుపరచాలని, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పై ఏఎన్ఎంలో ఆశా వర్కర్లు ఫాలో అప్ చేయాలన్నారు హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి వారి వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మాతృ మరణాలపై సమీక్షించారు. జిల్లాలో జరిగిన మాతృ మరణాలలో ఆరు మాతృ మరణాలపై సమీక్షించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, సిబ్బంది గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరైన సమయంలో చికిత్సలు అందించి ఇకముందు మాతృమరణాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు సకాలంలో వ్యాక్సినేషన్ కూడా నిర్వహించాలని కోరారు. ఏఎన్ఎం, ఆశా గృహ సందర్శన చేసి గర్భిణీ స్త్రీల నమోదు సకాలంలో చేసి వారికి వ్యాక్సినేషన్, మరియు మాత్రలు, చికిత్సలు అందించాలని ఆదేశించారు. హై రిస్క్ కేసులను సకాలంలో గుర్తించి గర్భిణి సమయంలో మరియు కాన్పు సమయంలో ఇబ్బంది కలగకుండా తల్లి బిడ్డ క్షేమంగా ఉండేటట్టు వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అవసరమైతే కాన్పు కోసం రిఫరల్ ఆసుపత్రికి పంపాలని సూచించారు. గర్భవతుల మొబైల్ నెంబర్లు యూపీహెచ్ సి, ఏఎన్ఎం,ఆశా దగ్గర ఉంచుకొని గృహసందర్శన, మరియు ఫోన్ ద్వారా కూడా గర్భవతుల ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని తగు సూచనలు, సలహాలు , చికిత్స అందించాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి , మాట్లాడుతూ జిల్లాలో యూపీహెచ్ సి, బీడీకే ద్వారా గర్భవతులకు అందిస్తున్న ప్రసవానికి ముందు, ప్రసవానంతర సేవలు గురించి వివరించారు. ఈ సమావేశంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయమాలిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సూచేత,గాంధీ మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యవతి, ఎస్ పి హెచ్ ఓ లు, మెడికల్ ఆఫీసర్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తహవుర్ రాణా ఆటకట్టించిన ఆనాటి ఎఎస్‌పి

- నేడు ఎన్ఐఎ చీఫ్‌గా విచారణకు సిద్ధం

**న్యూఢిల్లీ,ఏప్రిల్10( వెలుతురు):**

ఎట్టకేలకు ముంబై ఉగ్రదాడి నిందితుడు తహవుర్ రాణా ఆటకట్టింది. అమెరికాలో చట్టపరమైన దారులన్నీ మూసుకుపోవడంతో ఇండియాకు అప్పగించేందుకు అమెరికా అంగీకరించడం, ప్రత్యేక విమానంలో ఆయనను ఢిల్లీకి తీసుకుని రావడం జరిగింది. రాణా అప్పగింత భారతదేశ కీలక దౌత్యవిజయంగా చెప్పుకోవాలి. అయితే దీని వెనుక తన వాదనను బలంగా వినిపించి రాణాను అప్పగించేందుకు అమెరికా కోర్టును ఒప్పించడంలో ఇండియన్ పోలీస్ సర్వీస్ అధికారి కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు రాణాను ఇండియాకు తీసుకురావడంతో ఆయనను మొదటిసారిగా ఇంటరాగేట్ చేయనున్న పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారి కూడా ఆయనే. ముంబై దాడుల సమయంలో కసబ్‌తో మొదటిగా తలపడింది కూడా ఆయనే కావడం విశేషం. అప్పట్లో ముంబై సెంట్రల్ ప్రాంతం అడిషనల్ పోలీసు కమిషనర్‌గా ఉన్న ఆయన...ఇప్పుడు నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ చీఫ్‌గా ఉన్నారు. ఆయనే సదానంద్ దాతే. 2008లో ముంబై సెంట్రల్ అదనపు పోలీసు కమిషనర్‌గా ఉన్న సదానంద్ దాతే వెంటనే అప్రమత్తమయ్యారు. ఇద్దరు ఉగ్రవాదులు ఆసుపత్రిలోకి చొరబడ్డారనే సమాచారం అందింది. అది మహిళలు, చిన్నారుల చికిత్సా కేంద్రం కావడంతో ఉగ్రవాదులు వారిని బందీలుగా పట్టుకుని ఉండొచ్చని గ్రహించిన దాతే వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఆ ఇద్దరు ఉగ్రవాదులు అజ్మల్ కసబ్, అబు ఇస్మాయిల్ అని ఆ తర్వాత నిర్ధారణ అయింది. ఆసుపత్రి పైకప్పు నుంచి ఉగ్రవాదులు విచాక్షణారహితంగా కాల్పులకు దిగారు. దాతే ఎదురుకాల్పులు జరిపినప్పటికీ టార్గెట్ దూరంగా ఉడటం, పైనుంచి కాల్పులు కావడంతో పరిస్థితి క్లిష్టంగా మారింది. కసబ్ పైనుంచి విసిరిన గ్రెనేడ్ దాతేకి సరిగ్గా మూడడుగుల దూరంలో పడింది. దాతే టీమ్‌లోని సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ మోరే అక్కడికక్కడే మృతి చెందగా, దాతే, మరో ముగ్గురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ చికిత్సకు నిరాకరించిన దాతే ఉగ్రవాదుల ఏరివేత ఆపరేషన్ కొనసాగించారు. సరిగ్గా 40 నిమిషాల తర్వాత.. ఆసుపత్రిలోని ఆరవ అంతస్తు వరకూ దాతే చేరుకున్నారు. రూఫ్‌టాప్ చేరడానికి దారితీసే మెట్ల దగ్గర నుంచి ఉగ్రవాదులపై కాల్పులు జరిపారు. దీంతో ఉగ్రవాదులు మరో గ్రెనేడ్ విసిరారు. అది ఆయనకు సమీపంలోనే పేలడంతో కాళ్లు, ముఖానికి తీవ్రగాయాలై రక్తస్రావం జరిగింది. ఇదే అదనుగా భావించిన ఉగ్రవాదులు అక్కడి నుంచి పరారయ్యారు. దాతే సాహసానికి మారుపేరుగా డిపార్ట్‌మెంట్‌లో పేరు తెచ్చుకుని అంచెలంచెలుగా ఎన్ఐఏ చీఫ్ స్థాయికి ఎదిగారు. 1990 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆయన ఒక గౌరవప్రదమైన కుటుంబంలో జన్మించారు. తొలినాళ్లలో పేపర్ బాయ్‌గా పనిచేయగా, ఆయన తల్లి పనిమనిషిగా పనిచేశారు. ఆ తర్వాత క్రమంలో ముంబై పోలీసు శాఖలో, సీబీఐలో, మహారాష్ట్ర ఏటీఎస్‌లో దాతే కీలక సేవలు అందించారు. ముంబై దాడుల సమయంలో ఆయన చూపించిన తెగువ, సాహసానికి గాను ధైర్యసాహసాలకు ఇచ్చే ప్రెసిడెంట్ గాలంటరీ మెడల్ అందుకున్నారు. ఏడాది క్రితమే ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్‌గా దాతే నియమితులయ్యారు. 17 ఏళ్ల క్రితం మృత్యువు అంచులవరకు వెళ్లిన ముంబై దాడుల కేసులో ప్రమేయం ఉన్న రాణాను ఇప్పుడు ప్రశ్నించేందుకు ఆయన సిద్ధమవుతున్నారు.

## పాక్‌లో దాగివున్న ఉగ్రవాదులందరినీ ఏరేయాలి

- కసబ్ మాదిరిగా అందరికీ ఉరేయాల్సిందే

**న్యూఢిల్లీ,ఏప్రిల్10( వెలుతురు):**

ముంబయి ఉగ్రదాడి ఘటనలో కీలక సూత్రధారి తహవ్వూర్ రాణా భారత్‌కు చేరుకున్నాడు. అమెరికా నుంచి దిల్లీ విమానాశ్రయానికి అతడిని తీసుకొచ్చారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో అతడిని ఎన్ఐఏ ప్రధాన కార్యాలయానికి తరలించినట్లు సమాచారం. దీంతో ఎన్ఐఏ ప్రధాన కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. తహవ్వూర్ రాణాను భారత్‌కు తీసుకురావడంపై ముంబయి దాడుల్లో బాధితురాలు, ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను గుర్తించడంలో కీలక సాక్షిగా ఉన్న దేవికా రోటావన్ హర్షం వ్యక్తం చేశారు. అతడిని అమెరికా నుంచి తీసుకురావడం భారత ప్రభుత్వం సాధించిన పెద్ద విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ... తహవ్వూర్ రాణాను తీసుకొచ్చినందుకు భారత్, అమెరికా ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. పాకిస్థాన్‌లో ఇప్పటికీ దాగి ఉన్న ఉగ్రవాదులను పెంచి పోషించేవారి పేర్లు బయటకు రావొచ్చు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ సర్కార్ కృషిచేస్తోంది. పాకిస్థాన్‌లో దాగి ఉన్న ఉగ్రవాదులతో పాటు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే.. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చేవారిని శిక్షించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.. అజ్మల్ కసబ్ మాదిరిగా ఉగ్రవాదులకు మరణ దండన విధించాలి. పాకిస్థాన్‌లో ఉన్న దావూద్ ఇబ్రహీం, హఫీజ్ సయీద్ ఇతర కీలక సూత్రధారులను భారత్‌కు తీసుకొచ్చి ఉరిశిక్ష విధించాలి. ఇప్పటికీ పొరుగు దేశంలో ఉన్న ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని, కసబ్ లాంటి కిరాతకుల్ని తయారుచేసే వారిని అంతం చేయాలి. అప్పుడే ముంబయి దాడుల్లో బాధితులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ముంబయి దాడి ఘటన రోజును గుర్తు చేసుకున్న ఆమె.. కసబ్‌ను చూపెట్టినప్పుడు తనకెవరైనా తుపాకీ ఇస్తే కాల్చేద్దామనుకున్నానన్నారు. అప్పుడు తన వయస్సు పదేళ్లేనని చెప్పారు. ముంబై దాడిలో 10 మంది ఉగ్రవాదులు ముంబయిలోని వివిధ ప్రాంతాల్లో విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 166 మంది అమాయకులను పొట్టనబెట్టుకోవడం యావత్ ప్రపంచాన్ని తీవ్ర విషాదానికి గురిచేసింది.

## తెలంగాణ పల్లెలకు చేరువగా ఇంటర్నెట్

- ప్రతి ఇంటికీ సాకేతికత చేరాలన్నదే లక్ష్యం
- ఐటిశాఖ మంత్రిశ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్10( వెలుతురు):**

ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఐటిశాఖ మంత్రిశ్రీధర్ బాబు అన్నారు. చివరి గ్రామం, చివరి ఇంటి వరకు ఫైబర్ కనెక్టివిటీ చేర్చే పనిలో ఉన్నామని చెప్పారు. పేద, మధ్యతరగతి, పెద్ద తరగతి ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాలన్నదే మా ధ్యేయం అని అన్నారు. ఫింగర్‌టిప్‌లో సమాచారం ఉండేలా సాంకేతిక వనరులు అందిస్తున్నాం. ఇవన్నీ అతి తక్కువ ధరకు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం వచ్చే ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుందని అన్నారు. ఇప్పటికే నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా నడుస్తోంది. అక్కడ ప్రజలు ఎంతో హర్షిస్తున్నారని చెప్పారు. ప్రతి ఇంటిలో స్మార్ట్ టీవీ ద్వారా టెలిఫోన్, కంప్యూటర్ సదుపాయాలు లభించేలా తయారు చేస్తున్నారని, ఇది విద్య, సమాచారం పరంగా ప్రజలకు చాలా ఉపయోగకరంగా మారనుందని వివరించారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 43,000 కిలోమీటర్ల ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటు- చేస్తున్నాం. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుందని మంత్రి చెప్పారు. అంతేకాకుండా.. '2013లో ÷ఖఆ ప్రభుత్వం ఇఄూకర ద్వారా గ్రామాల్లో ఫైబర్ నెట్‌వర్క్ ఇవ్వాలని ప్రారంభించింది. రాష్ట్ర విభజన తరువాత గత ప్రభుత్వం దీన్ని కొనసాగించింది. ఇప్పుడు మేము దీనిని పూర్తిగా పూర్తి చేయబోతున్నాం. మా ప్రభుత్వానికి సంవత్సరం నాలుగు నెలలు పూర్తవుతున్న ఈ సమయంలో, మిగిలిన 40 శాతం పనులు పూర్తి చేశాం. మిగిలినవన్నీ సమయానుకూలంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

# ప్రధానమంత్రి ముద్ర యోజన "చిన్న"వాళ్లకు ఆర్థిక చేయూత



- వ్యాసకర్త

**శ్రీ ఎం. నాగరాజు,**

**ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి, ఆర్థిక మంత్రిత్వ శాఖ**

2015, ఏప్రిల్ 8న గౌరవ ప్రధానమంత్రి ప్రారంభించిన ప్రధానమంత్రి ముద్ర యోజన (పీఎమ్ఎమ్‌వై) ద్వారా భారత ఆర్థిక సమగ్రత దిశగా కీలక అడుగు పడింది. దీని ద్వారా కార్పొరేటేతర, వ్యవసాయేతర చిన్న, సూక్ష్మ పారిశ్రామికవేత్తల కోసం రూ.10 లక్షల వరకు రుణాలను ఎలాంటి పూచీకత్తు లేకుండా అందిస్తున్నారు. 2013 ఎన్ఎస్ఎస్ఓ సర్వే ఆధారంగా ఈ పథకం రూపకల్పన జరిగింది. తయారీ, వ్యాపారం, సేవల రంగాల్లోని దాదాపు 5.77 కోట్ల చిన్న వ్యాపార యూనిట్లు, ప్రధానంగా వ్యక్తిగత యాజమాన్య సంస్థలు సకాలంలో ఆర్థిక సహాయాన్ని పొందడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయని ఈ సర్వే వెల్లడించింది. ఆర్థిక సహాయం అందుకోవడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు వారి వృద్ధికి ఆటంకంగా మారాయని సర్వే వివరించింది. అదనంగా, చిన్న పరిశ్రమల నిర్వాహకుల రుణ యోగ్యత సరిపడా లేకపోవడం, బ్యాంకుల క్లిష్టమైన నిబంధనలు, అవసరమైన లాంఛనాల గురించి అవగాహన లేమి వంటి అంశాలు సూక్ష్మ వ్యాపార రంగంలోని వ్యాపారులకు రుణాల లభ్యతను పరిమితం చేశాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వం పీఎమ్ఎమ్‌వై పథకాన్ని తీసుకువచ్చింది. తనఖాలు, గందరగోళంగా ఉండే నిబంధనలు, అధిక లావాదేవీ వ్యయాల వంటి సవాళ్లను పరిష్కరించడంలో ఇది ఒక ప్రత్యేకమైన రుణ పథకంగా నిలిచింది. తయారీ, వాణిజ్యం, సేవా రంగాల్లో ఆదాయాన్ని ఆర్జించే చిన్న వ్యాపార సంస్థలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలను అందించేలా ఈ పథకాన్ని రూపొందించారు. పీఎమ్ఎమ్‌వై కింద, టర్మ్ లోన్‌లు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు రెండింటినీ కవర్ చేస్తూ, బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు), మైక్రో ఫైనాన్స్ సంస్థలు (ఎమ్ఎఫ్ఐలు) సహా మెంబర్ లెండింగ్ ఇనిస్టిట్యూషన్స్ (ఎమ్ఎల్ఐలు) ఈ రుణాలను అందిస్తాయి. ప్రారంభంలో, శిశు, కిశోర్, తరుణ్ అనే మూడు వర్గాల కింద ఔత్సాహిక వ్యాపారవేత్తలకు రూ.10 లక్షల వరకు రుణాలు అందించారు. ఈ పథకం విజయవంతం కావడంతో, 'తరుణ్' కేటగిరీ కింద గతంలో రుణాలు తీసుకుని వాటిని విజయవంతంగా తిరిగి చెల్లించిన వ్యాపారుల కోసం ప్రభుత్వం "తరుణ్ ప్లస్" అనే కొత్త కేటగిరీని జోడించడంతో పాటు, రుణ పరిమితిని రూ. 20 లక్షలకు పెంచింది.

పీఎమ్ఎమ్‌వై ప్రారంభంతో, ప్రజలు బ్యాంకుకు పూచీకత్తుగా ఆస్తులను తాకట్టు పెట్టాల్సిన అవసరం లేకుండానే రుణాలను పొందగలిగారు. దీనివల్ల సమాజంలోని అణగారిన, బలహీన వర్గాలకు ప్రయోజనం చేకూరింది. పెద్ద సంఖ్యలో గ్రామీణ మహిళలు కూడా ఈ పథకం ద్వారా లబ్ది పొందారు. తమ పేరిట ఎటువంటి ఆస్తులు లేని వ్యక్తులకు రుణాలు ఇవ్వడానికి, రుణ చరిత్ర తగిన స్థాయిలో లేని.. బ్యాంకుకు తాకట్టు పెట్టడానికి ఎటువంటి ఆస్తులు లేని వ్యాపారులకు ఎక్కువ సంఖ్యలో సూక్ష్మ రుణాలు అందించేలా బ్యాంకులను ప్రోత్సహించడం కోసం భారత ప్రభుత్వం ఈ పథకం కింద రుణ మంజూరీకి హామీగా ప్రత్యేక క్రెడిట్ గ్యారంటీ నిధిని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం, భారత ప్రభుత్వ యాజమాన్య సంస్థ అయిన నేషనల్ క్రెడిట్ గ్యారంటీ ట్రస్టీ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌సీజీటీసీ లిమిటెడ్), ఈ పథకం కింద క్రెడిట్ గ్యారంటీ నిధులకు సంబంధించిన వ్యవహారాలు, కార్యకలాపాలను చూసుకుంటున్నది.

అర్హులైన వారికి సులభంగా రుణం అందించడమే కాకుండా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ దిశగా, ముఖ్యంగా శిశు కేటగిరీకి చెందిన రుణగ్రహీతల కోసం సరళీకృతమైన, వినియోగదారుల హితమైన దరఖాస్తు ప్రక్రియను రూపొందించారు. అలాగే, రుణగ్రహీతలు పీఎమ్ఎమ్‌వై రుణాలను సౌకర్యవంతంగా పొందేందుకు డిజిటల్ వేదికలను కూడా అందుబాటులో ఉంచారు. దరఖాస్తుదారులు జన్ సమర్థ్ పోర్టల్, 59 నిమిషాల్లో పీఎస్‌బీ లోన్స్ వంటి ఆన్‌లైన్ పోర్టల్‌ల ద్వారా కూడా ఈ రుణం కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఇది దరఖాస్తుదారు డేటా డిజిటల్ మూల్యాంకనం ఆధారంగా త్వరితగతిన, సమర్థంగా రుణ ఆమోద ప్రక్రియను పూర్తి చేస్తుంది. ఇంకా, అనేక బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ సొంత ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు, మొబైల్ యాప్‌లను కూడా దీని కోసం ప్రారంభించాయి. కాగితం వినియోగాన్ని తగ్గించడం ద్వారా, వ్యక్తిగతంగా కార్యాలయానికి వెళ్లే అవసరం లేకుండా రుణ దరఖాస్తులను క్రమబద్ధీకరించాయి.

గత దశాబ్దంలో, ప్రజల రుణ అవసరాలను తీర్చడంలో గల ఇబ్బందులను పరిష్కరించడం ద్వారా భారత ప్రజల వ్యాపార నిర్వహణ స్ఫూర్తిని వెలికితీయడంలో పీఎమ్ఎమ్‌వై కీలక పాత్ర పోషించింది. దేశంలో సూక్ష్మ సంస్థల వృద్ధికి ఇది ఊతమిచ్చింది. ఈ పథకం ద్వారా 52 కోట్లకు పైగా రుణాలు మంజూరయ్యాయి. వీటి విలువ రూ. 33.54 లక్షల కోట్లు, దీని ద్వారా ఈ పథకం లబ్ధిదారుల్లో సుమారుగా 20శాతం మంది కొత్తగా వ్యాపారాలు ప్రారంభించారు. కాలక్రమేణా సగటు రుణ పరిమాణం దాదాపుగా రెట్టింపు అయింది. కిశోర్, తరుణ్ వర్గాల కింద మంజూరు చేసిన రుణాల్లో గణనీయమైన పెరుగుదల నమోదైంది. మంజూరు చేసిన మొత్తం రుణాల్లో ఇవి 65శాతం వాటా కలిగి ఉన్నాయి.




ఏ కార్యక్రమం విజయమైనా నిజానికి దాని సమగ్రతతోనే ముడిపడి ఉంటుంది. ఆర్థిక సమగ్రతను ప్రోత్సహించడం, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం ద్వారా పీఎమ్ఎమ్‌వై దేశ సామాజిక వ్యవస్థను బలోపేతం చేస్తూనే ఉంది. రుణాలు పొందే ప్రక్రియను సులభతరం చేయడం ద్వారా, ఈ పథకం వెనుకబడిన వర్గాలు, మహిళలకు సంస్థాగత ఆర్థిక చేయూతను అందించడంలో కీలక పాత్ర పోషించింది. ముద్ర రుణాల్లో దాదాపు 50శాతం ఎస్‌సీ/ఎస్‌టీ/ఓబీసీ వర్గాల వారికే మంజూరయ్యాయి. ముద్ర లబ్ధిదారుల్లో 68శాతం మంది మహిళా వ్యాపారవేత్తలు ఉండడం ప్రస్తావనార్హం. ఆర్థిక సమగ్రత, మహిళా సాధికారత, దేశ ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో పీఎమ్ఎమ్‌వై సాధించిన విజయం, 2047 నాటికి ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ సాధించాలనే దార్శనికత పట్ల భారత ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం.

# కార్పొరేట్ స్కూల్స్ దోపిడీకి కళ్ళెం పడేదెప్పుడు

## ఎస్. దుర్గయ్య గౌడ్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య...

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 10:**

స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ మంత్రి గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న, ఎదేచ్ఛగా దోపిడి చేస్తూ దొరికిన కాడికి దోచుకుంటూ మాకు ఎదురే లేదు, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు,అన్నట్లుగా ఉంది శ్రీ చైతన్య నారాయణ విద్యా సంస్థల దోపిడి.. పార్టీలు మారిన పాలకులు మారిన దోపిడి మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలు. ఈ విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే ఒక్క పూట బడులు నడుపుతూ పరీక్షలు పూర్తి కాకుండానే జూన్ నెలలో ప్రారంభం అయ్యే క్లాసులకు ఇప్పటినుంచే శ్రీచైతన్య కార్పొరేట్ సంస్థలు కొత్త తరహా పద్ధతిలో ఏదేచ్ఛగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారు, కళాశాలల్లో పాఠ్య పుస్తకాలు అమ్మితే దొరికి పోతామని విద్యార్థి సంఘాల వాళ్ళు గోల చేస్తారు అధికారులు సీజ్ చేస్తారని గమనించి దొడ్డి దారిన తమ సొంత ఆటోల్లో కొరియర్ పద్ధతిలో అధిక డబ్బులు వసూలు చేస్తూ తల్లి విద్యార్థుల తల్లి తండ్రుల ఫోన్ ఆధారంగా లోకేషన్ షేర్ చేస్తూ, కేవలం 3000 లకు అమ్మాల్సిన పాఠ్య పుస్తకాలు, నోట్స్,పస్ట్, సెకండ్ క్లాసుల , వారికే 9000 మొదలు కొని 12000 పై క్లాస్ వాళ్లకి 12000 వేల నుంచి 16000 వేల వరకు విక్రహిస్తూ అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్న కండ్లున్న కబోదుల్లా పట్టి పట్టినట్లు విద్యాశాఖ అధికారులు వారికి వెన్ను దన్నుగా ఉంటున్నారు... దీనికి తోడు యూనిఫామ్ పేరిట 3000 వేల నుంచి 7000 వేల వరకు దండుకుంటున్నారు.. ఇప్పటికే 60.000 వేల నుంచి 1.50.000 వేల వరకు ఉన్న పేజీలు 10 శాతం పెంచుతున్నాం అని మెసేజ్ చేస్తూ, కొత్త స్టూడెంట్స్ ఇప్పుడే



అడ్మిషన్ తీసుకుంటే 1.50.000 వేలకు గాను 1.20.000 వేలకు రిజర్వేషన్ చేసుకోవచ్చు జూన్ లో ఐతే ఈ రాయితీ ఇవ్వలేమంటూ ఇంటర్ అడ్మిషన్స్ కు తెర తీశారు, ఇప్పటికే అయిపోయాయని సీట్లు కాలి లేవని వదంతులు పుట్టిస్తున్నారు.. ఇంతా జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు కేవలం పేపర్ ప్రకటనలు మాత్రమే ఇస్తూ లోలోపల అంట కాగుతున్నారు.. దీనికి తోడు ,ఐఐటి ఒలింపియాడ్, టెక్నో కాన్సెప్ట్, పేరుతో ఎలాంటి అనుమతులు లేకున్న అదనంగా డబ్బులు వసూళ్లు... ప్రభుత్వ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా సీ.బి.ఎస్ పేరుతో ఒక్క బ్రాంచి పెట్టీ వాటి మీద మరో ఐదు బ్రాంచీలు ఏదేచ్ఛగా నిర్వర్తిస్తున్న అడిగే వారు లేరు.. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక స్పెషల్ ఫోర్స్ ఏర్పాటు చేసి ఈ కార్పొరేట్ సంస్థ ల దోపిడీకి కళ్ళెం వేయడం తో పాటు, దోపిడీకి పాల్పడిన విద్యా సంస్థ ల పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం... వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి కార్పొరేట్ స్కూల్స్ లో నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేసి , నోటీస్ బోర్డ్ పైన తమ పేజు స్ట్రక్చర్ తరగతుల వారిగా బోర్డ్ లో పేర్కొనాలి.. దానితో పాటు పాఠ్య పుస్తకాల విక్రయాలు, యూనిఫామ్ వివరాలు తెలియచేయాలి,, అదేవిధంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి ఏమిటంటే గత మూడు ఏండ్లుగా పెండింగులో ఉన్న స్కాలర్ షిప్స్, పీజు రియాంబర్స్ మెంటు,పూర్తిగా చెల్లించాలి,స్కాలర్ షిప్స్ మీద ఆధారపడి చదువుతున్న ఇంజనీరింగ్ డిగ్రీ పీజీ విద్యార్థులకు పేజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్స్ రాక తమ సర్టిఫికెట్స్ యాజమాన్యం ఇవ్వక పోవడం చేత పై చదువులకు,ఉద్యోగాలకు అర్హత లేకుండా పోతుంది,అదే విధంగా మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్యా అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే పేజీలు చెల్లించాలి, సెలెక్ట్ ఐపోయి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఐపోయి రెండు ఏండ్లు గడుస్తున్న ఇప్పటికీ బడ్జెట్ కేటాయింపు లేదు, మొన్న జరిగిన అసెంబ్లీలో దీనిపైన తీవ్ర మైన చేర్చ జరిగిన విషయం తెలిసిందే దీనిపైన బీజేపీ సభ్యులు పాయల్ శంకర్, మాజి మంత్రి గంగుల కమలాకర్, ఏం ఐ.ఎం, పార్టీ నేత మండి పడితే పూర్తి పేజీలు ఇస్తామని,మంత్రి సీతక్క హామీ ఇచ్చారని దుర్గయ్య గౌడ్ గుర్తు చేశారు..ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెట్టీ పెద మధ్య తరగతి వర్గాల వారికి మంచి విద్యను అందిస్తామని చెబుతూ, గురువారం రోజున రాష్ట్ర ముఖ్యమంతి రేవంత్ రెడ్డి పోలీస్ అకాడమీలో విద్యా సంస్థ ను ప్రారంభిస్తూ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న అన్ని సంక్షేమ పథకాల కంటే గొప్ప పథకం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం,మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించడం,విద్యా ద్వారానే ప్రగతి కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య తరుపున మీకు విజ్ఞప్తి చేస్తున్నాం.. ఎస్. దుర్గయ్య గౌడ్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య

## పన్నుల వసూళ్లు సజావుగా సాగాలి

- అప్పడే అభివృద్ధి పనులకు ఆటంకం రాదు
- మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచన

**విజయవాడ,ఏప్రిల్10( వెలుతురు):**

పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే అభివృద్ధి ఆగిపోతుందని, చేయాల్సిన పనులు నిలిచిపోతాయని అన్నారు. ఏపీ మున్సిపల్ కమిషనర్ల ఒకరోజు వర్క్ షాపు విజయవాడలో జరిగింది.. వర్క్‌షాప్ కు హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ మునిసిపల్ కమిషనర్లు రెవెన్యూ పై దృష్టిపెట్టాలని అన్నారు.. అలాగే కలెక్షన్లు లేకపోతే ఏమీ చేయలేం అన్నారు.. ఏ మునిసిపాలిటీ- కలెక్షన్ ఆ మునిసిపాలిటీలోనే వినియోగించుకునేలా అవకాశం ఇచ్చారు.. వచ్చే మార్చి నాటికి 80 శాతానికి పైగా కలెక్షన్లు జరిగిపోవాలన్నారు.. కుక్కల స్టెరిలైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మునిసిపాలిటీ-లు స్వయం పరిపాలన చేయాలి.. కలెక్షన్లు లేనిదే మనం ఏమీ చేయలేం.. 2014-19 మధ్యలో అండర్ అసెస్మెంట్లు రెగ్యులరైజ్ చేయలేదు.. అప్పట్లో రాష్ట ఖజానా బాగానే ఉండేది... ప్రతీ వారం కలెక్షన్ గురించి నేను అడుగుతూనే ఉంటాను.. ట్యాక్స్‌లు కట్టకపోతే కరెంటు- కట్ చేస్తామని స్పష్టం చేశారు.. స్వచ్ఛ ఆంధ్ర, మునిసిపాలిటీ-లు 50-50 విధానంలో మెషీన్లు కొనాలి.. రాబోయే రోజుల్లో అంతా మెకనైజ్డ్ విధానాలే... రాబోయే రెండేళ్ళలో మునిసిపల్ బిల్డింగ్ లు కట్టే ఆలోచన లేదన్నారు మంత్రి నారాయణ.. చాలాకాలంగా ఉండిపోయిన చెత్త అక్టోబర్ 2 నాటికి లేకుండా చేయాలి.. ఆఆఇ, ఆఃఄఐ లు కూడా జరగాలి అన్నారు.. కుక్కలకు వేక్సినేషన్ పూర్తిస్థాయిలో జరగాలి.. గుంటూరులో చిన్న పిల్లాడి మరణం చాలా దారుణం.. కుక్కల స్టెరిలైజేషన్ అనేది ప్రధాన అంశంగా మీరు పూర్తి చేయాలి.. వేసవి నీటి ఎద్దడి కష్టం రాకుండా అందరూ చూడాలి... బిందెలు పట్టు-కుని మహిళలు రోడ్ల మీదకు రాకుండా చూడాలి అని ఆదేశించారు మంత్రి నారాయణ.. ఇక, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరంలో మునిసిపల్ కమీషనర్లు ఏం చేయాలి అనేది ఇవాళ వర్క్ షాప్ లో ఇవ్వడం జరుగుతుంది.. ఇవాళ ఇచ్చే విధానాల ఆధారంగా మునిసిపల్ కమీషనర్ల రివ్యూ జరుగుతుంది.. నగర జనాభా ఎప్పటికప్పుడు పెరుగుతుంది .. ఆస్థిపన్ను వసూలు చేయడం ప్రధాన టార్గెట్‌గా ఉండాలన్నారు.. వసూలు చేసిన ఆస్థిపన్ను ఆయా మునిసిపాలిటీ-లే వినియోగించుకోవచ్చు.. మార్చి 30 నాటికి 80 శాతంపైగా రెవెన్యూ కలెక్షన్ ఉండాలి అని స్పష్టం చేశారు..

### కాంగ్రెస్ అంటేనే కబ్జాలు....
# కక్షసాధింపులు

- నత్తనడకన పనులు సాగుతున్నాయన్న కెటిఆర్



**హైదరాబాద్,ఏప్రిల్10( వెలుతురు):**
ఎస్ఆర్డీపీ పథకం కింద హైదరాబాద్‌లో చేపట్టిన పనులు 16 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పూర్తయినవాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగ్ చేశారు కానీ నిర్మాణంలో ఉన్నవాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశాని మండిపడ్డారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా అని ప్రశ్నించారు. హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా అని నిలదీశారు. అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్లను ఉసిగొల్పడం కాదని ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. నాడు వాయువేగంతో ఎస్ఆర్డీపీ పథకం కింద ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ బ్రిడ్జీలు నిర్మించాం. కానీ 6 నెలల కాంగ్రెస్ పాలనలో నత్తనడకన సాగుతున్న పనులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ఫలక్ నుమా ఆర్వోబీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ప్రతిపక్షాల మీద అక్రమ కేసులు పెట్టి చంచల్ గూడా జైలుకు పంపే శ్రద్ధ దాని ముందున్న ఫ్లై ఓవర్ పూర్తి చేయడంపై లేదని మండిపడ్డారు. శిల్పా లేఅవుట్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి కలిపే రెండో లెవెల్ వంతెనది అదే దుస్థితి ఉంది. శాస్త్రిపురం ఆర్వోబీ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పూర్తయిన వాటికి సున్నాలేసి రిబ్బన్ కటింగులు చేశారు. నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిని సమీక్షించకుండా గాలికి వదిలేశారు. కాంగ్రెస్ అంటే కమిషన్లు దండుకోవడం, కబ్జాలు చేసుకోవడం, కక్ష తీర్చుకోవడమేనా ? ?హైడ్రా, మూసీ పేరుతో పేదల ఇండ్ల కూల్చివేతల మీద ఉన్న శ్రద్ధ నిర్మాణాల మీద లేదా! ?అభివృద్ధి అంటే భూములను చెరబట్టడం, బుల్డోజర్ లను ఉసిగొల్పడం కాదు!' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# తమ్ముడి దాడిలో అక్క మృతి




**హైదరాబాద్,ఏప్రిల్10( వెలుతురు):**
క్షణికావేశంలో దారుణాలకు ఒడిగడుతున్నారు. ఆస్తుల కోసం కన్నతల్లిదండ్రులు, తోబుట్టువులుపై కూడా దాడులకు పాల్పడుతున్నారు. ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు ఎక్కువైపోతున్నాయి. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి చోటు నగరంలో చేసుకుంది. హైదరాబాద్ పాతబస్తీ చాదర్ ఘాట్ లో దారుణం వెలుగుచూసింది. అక్క, అన్న పై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు ఓ తమ్ముడు. ఈ దాడిలో సోదరుడికి తీవ్ర గాయాలు కాగా అక్క ప్రాణాలు కోల్పోయింది. లక్ష్మిని ఆమె సోదరుడు మదన్ బాబు కత్తితో దాడిచేసి చంపేశాడు. గాయపడిన సోదరుడిని ఆస్పత్రికి తరలించారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ దారుణానికి పాల్పడ్డట్టు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు- తెలిపారు.

# వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు

- టిడిపి కార్యకర్త కిరణ్ అరెస్ట్



**అమరావతి,ఏప్రిల్10( వెలుతురు):**
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ, ఇబ్రహీంపట్నం ప్రాంతంలో కిరణ్ ఉన్నట్లు గుర్తించిన గుంటూరు జిల్లా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. సోమవారం రోజున వైఎస్ భారతిపై నిందితుడు అనుచిత వ్యాఖ్యలు చేశాడు. అతని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో విషయం కాస్త టీడీపీ పెద్దల వద్దకు చేరింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో గురువారం కిరణ్ కుమార్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని గుంటూరు జిల్లా పోలీసులకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో కిరణ్ కుమార్ లొకేషన్‌ను గుర్తించిన పోలీసులు వెంటనే ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం చేరుకుని అరెస్టు చేశారు. కిరణ్ అసభ్యకర వ్యాఖ్యల వీడియో పెద్దఎత్తున రాజకీయ దుమారాన్ని రేపింది. దీనిపై అధిష్ఠానం సీరియస్ అయిన వెంటనే.. అతను క్షమాపణలు కోరాడు. తాను క్షమించరాని నేరం చేశానని అన్నాడు.

# బలహీన వర్గాల ఆశాజ్యోతి - జ్యోతిరావు పూలే.!



జ్యోతిరావు పూలే పూర్తి పేరు మహాత్మా జ్యోతిరావు గోవింద రావు పూలే, 11 ఏప్రిల్ 1827 నాడు మహారాష్ట్రలోని సాతర గ్రామంలో చిన్న బాయి, గోవిండ్ రావు పూలే దంపతులకు జన్మించారు. స్కాటిష్ మిషన్ హైస్కూలు పూనెలో విద్యాభ్యాసం చేశారు. జ్యోతిరావు పూలే భార్య పేరు సావిత్రిబాయి పూలే. సావిత్రిబాయి పూలే మొదటి ఉపాధ్యాయురాలు, పూలే కుల, మత వ్యవస్థ, అంటరానితనం నిర్మూలనకు, మహిళలు, బాలికల అభ్యున్నతికి కృషి చేశారు. 1873 సెప్టెంబర్ 24న పూలే తన అనుచరులతో కలిసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం 'సత్యశోధక్ సమాజ్' ను ఏర్పాటు చేశాడు. పూలే ప్రజలలో సామాజిక చైతన్యానికి అనేక పుస్తకాలు రాసారు. ఆయన రాసిన రచనలలో ప్రసిద్ధి చెందినది 'గులాంగిరీ' సమాజంలోని బానిసత్వాన్ని రూపుమాపేందుకు, ప్రజలను జాగృతం చేయడానికి కృషి చేశారు.

సమాజంలోని మూఢనమ్మకాల నిర్మూలనకు, మద్యపానం, ధూమపానానికి వ్యతిరేకంగా మహిళలు విద్యావంతులు కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందని జ్యోతిరావు పూలే గుర్తించారు. బాలికలకు, మహిళలకు విద్యను బోధించడానికి ఎవ్వరు ముందుకు రాకపోవడంతో తన భార్య సావిత్రిబాయి పూలేను విద్యావంతురాలనుచేసి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దాడు. సావిత్రిబాయి పూలే బాలికలను, మహిళలను విద్యావంతులను చేయడానికి కృషి చేశారు. సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్ ఇద్దరు బడుగు, బలహీన వర్గాల బాలికలను, మహిళలను విద్యావంతులను చేయడానికి సమున్నత కృషి చేశారు. మహిళలను విద్యావంతులను చేయడానికి ఇష్టపడక సావిత్రిబాయిని అనేక ఇబ్బందులను గురి చేశారు. కొంతమంది దౌర్జన్యాలు, దాడులకు పాల్పడ్డారు. మన్నూ, టమాటా, కోడిగుడ్డులతో దాడులు చేశారు. ఎన్నిరకాలుగా ఇబ్బందులకు గురిచేసినా దాడులకు, దౌర్జన్యాలకు భయపడకుండా ధైర్యంతో బాలికలకు, మహిళలకు విద్యాబోధన చేశారు.జ్యోతిరావు పూలేపై గౌతమబుద్ధుడు, కబీర్, ముహమ్మద్, తుకారాం వంటి సంఘసంస్కర్తల ప్రభావం ఉంది. పూలే వితంతు వివాహాలను ప్రోత్సహించారు. సతీసహగమనాన్ని ఎదిరించారు. మూఢనమ్మకాలను ఖండించారు. విద్య ద్వారా సమాజంలో మార్పు జరుగుతుందని బలంగా విశ్వసించి దానికోసం కృషి చేశారు. అనేక మంది బ్రాహ్మణులు, బ్రాహ్మణ సంఘాలు జ్యోతిరావు పూలే చేస్తున్న పనులని వ్యతిరేకించారు. వారిని తమ వాదన పటిమతో మెప్పించి ఒప్పించారు. మహారాష్ట్ర బ్రాహ్మణ సమాజం పూలేకు 'మహాత్మా' అనే బిరుదుతో సత్కరించారు. భారతదేశ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ జ్యోతిరావు పూలేను తను గురువుగా భావించారు. మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలకు, ఉద్యానవనాలకు జ్యోతిరావు పూలే పేరు మనకు కన్పిస్తుంది.జ్యోతిరావు పూలే సంఘసంస్కర్తగా, ఉపాధ్యాయులుగా, పుస్తక రచయితగా, మంచి ఉపన్యాసకులుగా బహుముఖ ప్రజ్ఞాశాలి. జ్యోతిరావు పూలే ఆశయాలు, లక్ష్యాలు, సిద్ధాంతాలు, విధానాలు ఈనాటి తరానికి ఆదర్శప్రాయం, బడుగు, బలహీన, దళిత బహుజన, మహిళా ఉద్యమాలకు ఆదర్శనీయుడు మహాత్మాజాతీయ చరిత్రలో సామాజిక న్యాయానికి మార్గదర్శకుడిగా నిలిచిన మహానుభావుల్లో ముందు వరుసలో ఉండే పేరు జ్యోతిబా పూలే.

**సమాజ సేవారంగంలో అడుగులు:**

విద్యా విప్లవానికి పునాదికురిపిన జ్యోతిరావు పూలే, 1848లో తన భార్య సావిత్రీబాయి పూలేకు చదువు చెప్పడం ప్రారంభించారు. ఇది బ్రిటిష్ భారతంలో ఒక సాహసోపేతమైన చర్య. అనంతరం పుణెలోనే మొదటి బాలికల పాఠశాల స్థాపించారు. ఇది భారతదేశంలో తొలిసారిగా బాలికల కోసం స్థాపించిన పాఠశాలగా చరిత్రలో నిలిచింది. ఆ తర్వాత అణగారిన వర్గాలకు విద్య అందించడంలో ముందుండారు. దళితులు, ఇతర బహిష్కృత వర్గాలకు సమాన అవకాశాల కోసం కృషి చేశారు.

జ్యోతిరావు పూలే రచించిన 'గులాం గిరీ', 'శేతీచా భరణ' వంటి రచనలు అప్పటి సామాజిక వ్యవస్థను విశ్లేషిస్తూ, తిరుగుబాటును ప్రతిబింబించేవిగా ఉన్నాయి. "బ్రాహ్మణ్య వ్యవస్థ అంటే మనవలకే కాకుండా దేశానికే శాపం" అన్న తీర్పుతో ఆయన రచనలు సామాజిక పరివర్తనకు దోహదపడినవి.

**స్త్రీ విద్యపై దృష్టి:**

జ్యోతిబా మరియు సావిత్రీబాయి కలిసి మహిళా విద్యను నూతన దిశగా తీసుకెళ్లారు. స్త్రీలను పురుషులతో సమానంగా చూడాలి అన్న భావనతో మహిళల విద్యను ప్రోత్సహించారు. అది అప్పటి సమాజానికి పెద్ద ఝులక్.

**ఆరోగ్య, మానవ సేవా రంగంలో కృషి:**

మహమ్మారులు వచ్చినప్పుడు పూలే దంపతులు స్వయంగా సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనాథాశ్రమాలు, దత్తత కేంద్రాలు ఏర్పాటు చేసి, అనాధలకు ఆశ్రయం ఇచ్చారు. వారి సేవ మానవత్వానికి నిదర్శనం.

**ఆధునిక సామాజిక న్యాయ ఉద్యమానికి పునాదులు:**

భారతదేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, పెరియార్ రామస్వామి, నారాయణగురు వంటి నాయకులు పూలే స్ఫూర్తితోనే తమ ఉద్యమాలను నడిపారు. జ్యోతిరావు పూలే చూపించిన మార్గం అనేక తరం నాయకులకు ప్రేరణగా నిలిచింది.నేడు, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడే ప్రతి ఉద్యమంలో పూలే ఆలోచనలు ప్రతిఫలిస్తూనే ఉన్నాయి. బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ప్రభుత్వాలూ, స్వచ్ఛంద సంస్థలూ ఆయన చూపిన దారిలోనే నడుస్తున్నాయి.జ్యోతిరావు పూలే జీవితాన్ని చూస్తే, ఒక వ్యక్తి సమాజంలో ఎంత మార్పు తేవచ్చో స్పష్టంగా అర్థమవుతుంది. ఆవిధంగా, జ్యోతిరావు పూలే జయంతి అంటే కేవలం ఓ జ్ఞాపక దినమే కాదు ు అది మార్పు,ఆయన జన్మించిన రోజు 1837 ఏప్రిల్ 11, నేటికి ఆయన జన్మించి 198సంవత్సరాలు పూర్తయిన వేళ, ఆయన సేవలను, ఆలోచనలను గుర్తు చేసుకోవడం ఎంతో గౌరవప్రదమైన విషయం. సమానత్వం, న్యాయం కోసం నిరంతరం పోరాడే స్ఫూర్తిదాయక దినోత్సవం. ఈ తరానికి, వచ్చే తరాలకు ఆయన ఆశయాలు మార్గదర్శకంగా నిలవాలి. పూలే చూపిన మార్గంలో నడిచే ప్రతీ అడుగు, మన దేశాన్ని సమానతా సమాజంగా తీర్చిదిద్దుతుంది.



మన్నారం నాగరాజు
తెలంగాణలోక్ సత్తా పార్టీ
రాష్ట్ర అధ్యక్షుడు
95508 44433

# నేటినుంచి సలేశ్వరం జాతర

- ఉదయం 7 నుంచి అటవీ ప్రాంతంలో అనుమతి

**అచ్చంపేట,ఏప్రిల్10( వెలుతురు):**
చుట్టూ అడవి.. కొండలు.. కోనలు.. జలపాతాలు.. ప్రకృతి రమణీయతకు అద్దంపట్టే నల్లమల అటవీ ప్రాంతంలో దట్టమైన లోయ గుహలో వెలసిన లింగమయ్య దర్శనం పూర్వజన్మసుకృతంగా భావిస్తారు. అలాంటి సలేశ్వరం జాతర ఉత్సవాలు శుక్రవారము నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల11 నుంచి 13 వరకు జాతర ఉత్సవాలు జరుగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు అడవిలోకి అనుమతి ఇవ్వనున్నట్లు- అటవీశాఖ అధికారులు ప్రకటించారు. ఉత్సవాలకు సంబంధించి అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుండి లింగమయ్య స్వామివార్లను దర్శించుకునేందుకు లక్షల సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నది. సలేశ్వరం వెళ్లే దారిలో చెంచు గుడారాల మీదుగా దట్టమైన అడవి మధ్య నుంచి రాళ్లు, రప్పలు, లోయలలోదిగి వెళ్లాల్సి ఉంటు-ంది. అక్కడికి వెళ్లడానికి వాహనాల సౌకర్యం ఉండదు. ఇది శ్రీశైలం అడవులలోని ఒక ఆదిమవాసి యాత్ర స్థలము. ఇక్కడ ప్రతి ఏడాది ఒకసారి మాత్రమే జాతరజరుగుతోంది. ఈ జాతర ఉగాది వెళ్లిత తర్వాత తొలిచైత్రపౌర్ణమికి మొదలౌతుంది. శ్రీశైలనికి 60కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. అడవిలో నుంచి ఫరహబాద్ మీదుగా 30 కిలో మీటర్ల వరకువాహన ప్రమాణం చేయాల్సి ఉంటుంది. ఇందులో 30 కిలో మీటర్లు వాహన ప్రయాణం, అక్కడి నుంచి 5 కిలో మీటర్లు కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఈశ్వరుడు లింగరూపంలో దర్శనమిస్తాడు.ఇక్కడ శంకరుడు లోయలో ఉన్న గుహలో





దర్శనమిస్తాడు. ఇక్కడ సంవత్సరంలో 3 రోజులు మాత్రమే ఈ అడవిలోకి అనుమతి ఉంటుంది. ఇక్కడ జలపాతానికి సందర్శకులు, భక్తులు అందరు ముగ్ధులుఅవుతారు. ఇది నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవులలో ఉంది. శ్రీ శైలం - హైదరాబాద్ వెళ్లే రహదారిలో శ్రీశైలం అటవీప్రాంతంలో శ్రీశైలం దారినుండి పక్కదారిలో ఫరహబాద్ పులిబొమ్మ నుండిలోపలికి వెళ్లాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుండి వచ్చేవారు 130 కి.మీ. ఉమ్మడి పాలమూరు జిల్లా కేంద్రం నుండి వచ్చేవారు 100 కి.మీ, నల్లగొండ జిల్లా నుండి వచ్చే వారు 150 కి.మీ దూరం ప్రయాణం చేసిన తర్వాత మన్ననూర్ గ్రామానికి చేరుకోవాల్సి ఉంటు-ంది. అక్కడి నుండి శ్రీశైలం- హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి మీదుగా మన్ననూర్ నుండి 15 కి.మీ దూరంలో ఉన్నఫరహాబాద్ చౌరస్తాకు చేరుకోవాలి. అక్కడి నుంచి పూర్తిగా దట్టమైన అటవీమార్గన సుమారు 30 కిలో మీటర్ల దూరంలో దట్టమైన అడవిప్రాంతంలో రాంపూర్పెంటకు చేరుకోవాలి. అక్కడి నుండి మరో 2 కి.మీ. దూరం ఆటోల ద్వారా వెళ్లే ప్రధాన మార్గం వద్దకు చేరుకోవాలి. అక్కడినుండి మరో 3 కి.మీ దూరం కాలినడకన కొండలు, గుట్టలు దాటు-కుంటూ సలేశ్వరం గుడివద్దకు సాహసయాత్ర చేయాల్సి ఉంటు-ంది. రెండో మార్గం నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని అప్పాయిపల్లి గ్రామం మీదుగా కాలినడకనతో పాటు- ట్రాక్టర్ల ద్వారా కొండలు, గుట్టల నుండి సాహసంగా సలేశ్వరం చేరుకోవాల్సి ఉంటు-ంది. ఫరహాబాద్ నుండి పదికిలోమీటర్ల దూరం వెళ్లగానే రోడ్డు ప్రక్కన నిజాం కాలం నాటి పురాతన కట్టడం కనబడుతుంది. నల్లమల అటవీప్రాంతం, వన్యప్రాణులను సంరక్షణకు సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ అధికారులు అన్నారు. ఆరోగ్యంగా ఉన్న వాళ్లు మాత్రమే రాగలరు. ఈ నెల 11, 12, 13 వరకు మూడు రోజులపాటు- సలేశ్వరం జాతరకు అనుమతి ఉంటుంది. చెంచుల ఆచార వ్యవహారాల ప్రకారం జాతరలు నిర్వహించుకునేందుకు ఆటవీశాఖ ఆటంకం కల్గించదు. సలేశ్వరం జాతరకు వచ్చే భక్తులు అటవీ పరిసరప్రాంతాల్లో ఎ÷-లాస్టిక్ వాడకం, బీడీ, చుట్ట, సిగరేట్ కాల్చడాన్ని పూర్తిగా నిషేధించాంరు.

# నేటినుంచి రెండ్రోజులు తుంబురతీర్థ ముక్కోటి

- భారీగా ఏర్పాట్లు చేసిన టిటిడి

**తిరుమల,ఏప్రిల్10( వెలుతురు):**
కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి సన్నిధి తిరుమలలో రెండు రోజుల పాటు- 'తుంబురతీర్థ ముక్కోటి' జరగనుంది. తిరుమల శ్రీ తుంబురు తీర్థ ముక్కోటి 11,12వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టిటిడి విస్తృత ఏర్పాట్లు- చేపట్టింది. ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి ఈ రెండురోజుల్లో ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటు-లో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సి ఉండటంతో 60 ఏళ్లు పైబడిన వృద్ధులు, గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు.భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టె-లు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. తీర్థానికి వెళ్లే మార్గంలో సూచి బోర్డులు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని గోగర్భం డ్యామ్ సర్కిల్ నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సులను మాత్రమే అనుమతిస్తారు. ప్రైవేట్ వాహనాలకు అనుమతి ఉండదు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా భక్తులకు టిటిడి విజ్ఞప్తి చేయడమైనది. ముక్కోటికి వచ్చే భక్తులను పాపవినాశనం నుంచి తిరుమలకు అనుమతించనున్నట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చేందుకు అవకాశం ఉన్నందున తిరుమల-పాపవినాశనం మార్గంలో ప్రైవేటు- వాహనాలకు అనుమతి నిలిపివేశామని తితిదే అధికారులు తెలిపారు. తుంబురతీర్థ ముక్కోటికి భక్తులు ఆర్టీసీ బస్సుల ద్వారా వెళ్లాలని సూచించారు. పౌర్ణమి సందర్భంగా తుంబురుతీర్థంలో పుణ్యస్నానాలు చేస్తే అంతా శుభం కలుగుతుందని భక్తకోటి విశ్వాసం. తిరుమలకు ఉత్తర దిక్కులో 16 కి.మీ. దూరంలో అటవీ ప్రాంతంలో ఉంటుందీ క్షేత్రం. ఒక ప్రళయకాలంలో తుంబురుడనే గంధర్వుడు ఈ తీర్థంలో మునగడంతో పునీతుడయ్యాడు. ప్రళయానికి గుర్తుగా ఇక్కడ కొండ చీలి ఉంటుంది. అక్కడే తుంబురతీర్థం ఉంటుంది.

# నేడు ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

- నేడు కళ్యాణోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరు



**కడప,ఏప్రిల్10( వెలుతురు):**
ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభి రామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఈ క్రమంలో శుక్రవారం ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు- సిద్ధం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. ఒంటిమిట్ట కోదండ రామాలయం కల్యాణోత్సవంలో పాల్గొననున్నారు. ప్రభుత్వం తరఫున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని స్ట్ హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు.. కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు- వస్త్రాలతో పాటు- ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# బిఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ది

- దానిని కొనసాగించే ప్రయత్నం చేయాలి



**నిజామాబాద్,ఏప్రిల్10( వెలుతురు):**
దేశంలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. కెసిఆర్ పాలనలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. అప్పుడే తెలంగాణ మరింతగా ముందుకు వెళ్లగలదన్నారు. తెలంగాణ వజ్రోత్సవ సభలో ఇదే ప్రధానంగా ప్రచారం చేస్తామని అన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని, కాంగ్రెస్ పట్ల తీవ్రవ్యతిరేకత మొదలయ్యిందని అన్నారు.

# తోపుదర్తి ప్రకాశ్ రెడ్డిపై కేసు నమోదు



**అనంతపురం,ఏప్రిల్10( వెలుతురు):**
వైకాపా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డిపై కేసు నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఇటీవల పాపిరెడ్డిపల్లెలో వైకాపా అధ్యక్షుడు జగన్ పర్యటన సందర్భంగా హెలికాప్టర్ వద్ద తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కొంతమంది వైకాపా కార్యకర్తలు రాళ్లదాడికి పాల్పడటంతో పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. గాయపడిన కానిస్టేబుల్ ఫిర్యాదుతో గురువారం తోపుదుర్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. జగన్ భద్రతపై పోలీసులు చేసిన సూచనలను మాజీ ఎమ్మెల్యే పాటించలేదని కానిస్టేబుల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జగన్ హెలికాప్టర్ దిగకముందే వైకాపా కార్యకర్తలు దూసుకొచ్చారన్నారు. ఆపై హెలికాప్టర్‌పై పిడిగుద్దులు గుద్దినట్లు- ఫిర్యాదులో పేర్కొన్నారు. హెలిప్యాడ్ వద్ద కార్యకర్తలను తోపుదుర్తి రెచ్చగొట్టినట్లు-.. భద్రతా వైఫల్యంగా చూపేందుకు ప్రయత్నం చేసినట్లు పోలీసుల విచారణలో నిర్ధరణ అయింది.

# “బాల బాలికలు భావి భారత సంపద”

## డాక్టర్ బండి సాయన్న, అధ్యక్షులు, స్కోప్ సంస్థ

### 100 మంది బడి ఈడు బాల కార్మికులను గుర్తించి, రక్షించిన స్కోప్ ఎన్జీవో

### గడ్డం మనోజ్ కుమార్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, జనగాం జిల్లా..

## చిన్న వయసులో పెళ్లి - చిక్కులకు మూలం

**జనగాం జిల్లా వెలుతురు ఏప్రిల్ 10:**
స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్( స్కోప్) సంస్థ భారతదేశ వ్యాప్తంగా 400 జిల్లాల్లో కొనసాగుతున్న 'యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్"అనే ప్రోగ్రాంలో భాగంగా 2024 - 25 సంవత్సరంలో స్కోప్ ఎన్జీవో జనగామ జిల్లాలో బాల కార్మికుల విముక్తి, బాలల అభ్యున్నతి కోసం, బాల బాలికలకు ఎలాంటి సమస్య వచ్చినా స్కోప్ ఎన్జీవో అండగా ఉంటుందనే తలంపుతో నిరంతరం కృషి చేస్తూ వస్తుంది. దీనిలో భాగంగానే ఈ సంవత్సరం డి . సి. పి.యు యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, కార్మిక శాఖ, విద్య శాఖ, పోలీస్ శాఖ సహకారంతో జిల్లాలోని వివిధ మండలాలలో తనిఖీలు నిర్వహించి బడి మానేసి మెకానిక్ షాప్స్, బట్టల షాప్, భవన నిర్మాణ, మొదలగు పరిశ్రమలలో పనిచేస్తున్న 100 మంది బాల కార్మికులను గుర్తించి జనగామ బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టి ఆ పిల్లలకు , వారి తల్లిదండ్రుల ఇరువురికి కౌన్సిలింగ్ ఇప్పించి, తెలంగాణ రాష్ట్రానికి చెందిన పిల్లలను స్థానిక పాఠశాల, కళాశాలలో చేర్పించడం జరిగింది.





అలాగే ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులను వారి తల్లిదండ్రులను పిలిపించి వారి రాష్ట్రాలకు పంపివ్వడం జరిగింది. ఈ బాలలలో సుమారుగా 35 మంది బాలికలు, 65 మంది బాలురు ఉన్నారు. అలాగే వీరిని పనిలో పెట్టుకున్న ఆయా సంస్థల నిర్వాహకులకు బాల కార్మిక చట్టాలపై అవగాహన కల్పించి జరిమానా విధించడం జరిగింది.

అలాగే ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని ఐదు మండలాలు లింగాల గణపురం, జనగాం, రఘునాథపల్లి, స్టేషన్ ఘన్పూర్ , కొడకండ్ల మండలాలలోని మండలానికి 10 గ్రామాల చొప్పున 50 గ్రామాలను దత్తత తీసుకొని ఆ గ్రామాల స్థితిగతుల తో కూడిన ప్రొఫైల్ ను తయారుచేసి, ఆ ప్రొఫైల్ ను ఆధారంగా చేసుకొని, ఆ గ్రామాలలోని వివిధ అధికారుల సహకారంతో ఆ గ్రామాలను బాల్యవివాహాలు లేని, బాల కార్మికులు లేని గ్రామం గా నిలుపుటకు కృషి చేయడం జరిగింది.

గ్రామంలోని గ్రామపంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్ల సహకారంతో 15 నుండి 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు, 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు ముఖ్యంగా కిశోర బాలికలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన స్కోప్ ఎన్జీవో కల్పించడం జరిగింది. అలాగే కొన్ని గ్రామాలలో 18 సంవత్సర నిండని అమ్మాయికి పెళ్లి చేస్తున్నట్టు ప్రయత్నాలు చేస్తున్న సందర్భలలో వారి తల్లిదండ్రుల నుండి 18 సంవత్సరాల నిండనది మేము పెళ్లి చేయమని హామీ పత్రం తీసుకోవడం జరిగింది. అలాగే ఈ గ్రామాలలో సుమారు ఒక 20 మంది చదువు మానేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి మళ్ళీ పాఠశాలలో చేర్పించడం జరిగింది.

స్కోప్ సంస్థ ఎంచుకున్న 50 గ్రామాలలో గ్రామపంచాయతీ సెక్రటరీల నుండి ఈ సంవత్సరంలో జరిగిన మ్యారేజ్ వివరాలు సేకరించి మ్యారేజ్ రిజిస్టర్ లో ఆ వివరాలు నమోదు చేసుకోవడం జరిగింది. ప్రాజెక్టులో భాగంగా స్కోప్ సంస్థ 'బాల్య వివాహాల రహిత భారత్' అనే స్లోగన్ తో ఎంచుకున్న గ్రామాలలో ప్రధాన కూడలలో గోడల పై బాల్య వివాహ చట్టాల గూర్చి అవగాహన వాక్యాలు రాయించడం జరిగింది.

దీనిలో భాగంగానే కుటుంబాలకు, వ్యక్తిగతంగా, మహిళా సంఘాలకు, విలేజ్ ఆఫీసర్స్ కి (వి.ఓ), నేడు యువత ఎక్కువగా సోషల్ మీడియా ప్రభావంతో చెడు వ్యసనాలకు తొందరగా తాత్కాలిక ఆకర్షణలకు గురి అవుతూ దాని దుష్ఫలితాలను అనుభవిస్తూ ఉంది. వీటిపై కూడా స్కోప్ సంస్థ యువతకు ఫోక్సో చట్టం, ఆ చట్టం యొక్క గురించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. జిల్లాలోని పాఠశాల, కళాశాలలలో, వివిధ సంఘాల సుమారు ఒక లక్ష మందికి బాల్య వివాహ నిరోధక చట్టం - 2006, బాల కార్మికుల చట్టం - 1986, ఫోక్సో చట్టం - 2012 మొదలగు చట్టాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

వీటితోపాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను, మానవ





**గడ్డం మనోజ్ కుమార్ గౌడ్,**
ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, స్కోప్, జనగామ జిల్లా

హక్కుల దినోత్సవంను, అవయవ దాన దినోత్సవాలను పురస్కరించుకొని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. జనగాం జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్(1098 )కి వచ్చిన కాల్స్ కి అనుగుణంగా చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ తో పాటు మా స్కోప్ ఎన్జీవో సిబ్బంది అయిన ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి మనోజ్ కుమార్, కౌన్సిలర్లు స్వాతి, పద్మలు, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్లు నాద్ర తబస్సుమ్, తరుణ్, అజిత్ లు కలిసి జనగాంలో అనుమానంగా సంచరిస్తున్న పబ్జి గేమ్ కి బానిసైన మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఒకే కుటుంబంలో ఇద్దరూ అబ్బాయిలు,ఒక అమ్మాయిని మరియు తల్లిని మహబూబ్ నగర్ తీసుకెళ్లి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. పలు సందర్భాలలో జిల్లా వ్యాప్తంగా తప్పిపోయిన పిల్లలను కూడా గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. జనగామ జిల్లా కేంద్రంకి చెందిన సర్కస్ చేస్తూ జీవనోపాధి పొందే వలస కుటుంబాలకు సంబంధించిన సుమారు 20 మంది విద్యార్థులను గుర్తించి వారిని కూడా స్థానిక పాఠశాలలో చేర్పించడం జరిగింది. స్కోప్ సంస్థ భవిష్యత్తులో కూడా బాలల సమస్యల కోసం నిత్యం పని చేయడానికి ముందుంటుందని తెలియజేస్తున్నాం.


















# కథాబలం లేకుండా కామెడీ.. చేయాలనుకున్నారు

## తికమక పెట్టించిన జాక్

సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు– కట్టి 'జాక్ – కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు. అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫ్లై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా అన్నదే చత్రకథ. దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' ..అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. అలాంటి కీలక విభాగం ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో.. దేశభద్రత, ప్రతిష్టకి సంబంధించిన ఆ వ్యవహారాలు ఎంత సీరియస్‌గా సాగుతుంటాయో ఊహించుకోవచ్చు. అలాంటి నేపథ్యాన్ని 'ఫన్' కోణంలో ఆవిష్కరించాలని ఎవరైనా అనుకుంటారా? కానీ, ఆ అవసరం బలంగా పడినట్టుంది దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌కు. 'టిల్లు స్క్వేర్' తర్వాత సిద్ధు జొన్నలగడ్డ చేసిన చిత్రమిది. టిల్లులా ఫన్ పంచుతాడనే అంచనాలతో ప్రేక్షకులు వస్తే? ఆ అంచనాకి తగ్గట్టుగా హీరో అల్లరి చేయకపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమోననే సందేహాలు బలంగా వెంటాడినట్టు–న్నాయి. అందుకే సన్నివేశాల్ని టిల్లు ఇమేజ్‌కు అనుగుణంగా మార్చేసి, 'రా' విభాగంలోకి తీసుకెళ్లి అల్లరి చేయించాడు.ఎదురుగా ఉన్నది ఉగ్రవాదులైనా, రా అధికారులైనా ఇంకెవరైనా సరే ఓ ఆట ఆడుకుంటూ ఉంటాడు జాక్. ఐపీఎస్‌గా పనిచేస్తున్న రంగా దగ్గరికి వెళ్లి 'నువ్వూ, నేను రా ఏజెంట్స్, మనం ఓ మిషన్‌లో భాగంగా పనిచేస్తున్నామని తన చుట్టూ తిప్పుకొంటాడు హీరో. పోనీ, ఇంతా చేసి కడుపుబ్బా నవ్వించారా అంటే అదీ లేదు. అటు– 'రా' విభాగంలో కనిపించే సీరియస్‌నెస్ లేక, ఇటు– జాక్ చేసిన అల్లరి టిల్లు తరహాలో ఫన్ పంచలేక... సినిమా రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. జోక్ కాదు ఫన్ అనే ఓ మాట ఈ సినిమాలో ఓ చోట వినిపిస్తుంది. కానీ, 'రా' నేపథ్యాన్ని, రా ఏజెంట్స్‌ని చూపించిన తీరు చూస్తే ఇదంతా ఓ పెద్ద జోక్ అనిపించక మానదు. హీరో పాత్ర, ఫిలాసఫీ విషయంలో మాత్రం బొమ్మరిల్లు భాస్కర్ మార్క్ కనిపిస్తుంది. ప్రథమార్ధం పర్వాలేదనిపించినా, ద్వితీయార్ధంలో విషయమేమీ లేదు. నేపాల్‌కి మారిన కథ ఏ దశలోనూ ఆసక్తిని రేకెత్తించదు. చాలా వరకూ సన్నివేశాలు ఊహకు అందేలా సాగుతుంటాయి. పతాక సన్నివేశాలు తేలిపోయాయి.




# విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ– త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు–కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు. తాజాగా రిలీజ్ చేసిన పోస్టర్ లో కూడా రిలీజ్ డేట్ వేయలేదు మేకర్స్.




# వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

## యాడ్స్ కోసం పనిచేయలేనంటూ..తిరస్కరణ

రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.



# అల్లు అర్జున్ -అట్లీ కాంబినేషన్

## హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు





కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తుననప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత, త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యినట్లు– టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు–గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ– ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ.1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజినెస్‌కి బాగా హెల్ప్ అవుతుందని సమంతని సెలక్ట్ చేశారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.




# రెడీ అవుతోన్న రానానాయుడు వెబి సీరిస్ 2

వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు– సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. ఇక ప్రస్తుతం వెంకటేష్‌తో పాటు– రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. కాగా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ సీజన్ 2లో వెంకటేష్, రానాతో పాటు– అర్జున్ రాంపాల్, కృతి కర్భందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. యాక్షన్ – క్రై–మ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ వెబ్‌సిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సూపర్ణ్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.

# ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

- రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం
- పోలీసులను తిట్టి చిల్లర నేతగావిమర్శలపాలు



**అమరావతి,ఏప్రిల్10( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాషట్రమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజులు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం. రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే నిలవాలి. గెలవాలంటే ప్రజలను ఓదార్చాలి. అందుకే రాప్తాడు పర్యటనలో డ్రామాలకు తెరలేపారు. నానా హంగామా సృష్టించారు. ఓదార్పుగా కాకుండా తన రాజకీయ దర్పం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై నోరు పారేసుకున్నారు. వారిని అనరాని భాషలో తిట్టారు. దీనికి ఓ మాజీ సిఎంగా సిగ్గుపడాలి. విమర్శలకు సమాధానం చెప్పాలి.

# ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

- వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతులు పెంచాలి

**న్యూఢిల్లీ,ఏప్రిల్10( వెలుతురు):**



ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచుకోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నందున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అలాగే పండిన పంటలను ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వాలి. అప్పుడే మనకు కూడా విదేవీ మారకం పెరగగలదు.

# నకిలీ విత్తనాలతో జాగ్రత్త

- గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి

**నిజామాబాద్,ఏప్రిల్10( వెలుతురు):**

ఎవరు విత్తనాలు కొనుగోలు చేసనా, దుకాణాదారు నుంచి పక్కాగా రషీదు తీసుకోవాలని వ్యవసాయాధికారులు హెచ్చరించారు. విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. వ్యవసాయ వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్దంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు చేసేందుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలావుంటే జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండించిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తరలించడానికే మొగ్గుచూపారు. జిల్లాలో రైతులు పండించిన పంట దళారుల భారీన పడి నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులు పండించిన పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకున్నారు. ధాన్యానికి మంచి మద్దతు ధర ఇవ్వడంతోపాటు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసింది. ధాన్యం కొన్నాక రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారు. ప్రభుత్వం రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే రైతు ఖాతాల్లో డబ్బులను జమ చేస్తోంది.






Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com